# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

14.9.2025 ఆదివారం Sunday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 92 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789




# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ

మణిపుర్ పేరులోనే మణి ఉందని, మణిపుర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపుర్‌ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని, మణిపుర్ కోసం 7వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభిస్తున్నా మని తెలియజేశారు. మణిపుర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపుర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. ,,



## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- యువత భాగస్వామ్యం కావాలి
- రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

04




## మా రిపోర్టును ఘోష్ కమిషన్ తొక్కిపెట్టింది

- తెలంగాణకు కాళేశ్వరమే జీవధార
- రిటైర్డ్ ఇంజినీర్ దామోదర్ రెడ్డి
- రౌండ్‌టేబుల్ సమావేవంలో వక్తలు,ఇంజనీర్లు

03



## నీట మునిగి నలుగురి మృతి

- శాపంగా మారిన సెలవు దినం..
- మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం
- కొమురంభీం జిల్లాలో ఘటన

02

## మావోయిస్టు అగ్రనేత సుజాతక్క లొంగుబాటు



02

# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

- ట్రిబ్యునల్ ముందు బలమైన వాదనలు వినిపిస్తాం
- 904 టీఎంసీల నీటి వాటాను రాబట్టాల్సిందే
- కృష్ణా జలాల ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించాలి
- న్యాయనిపుణులు, అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్, సెప్టెంబరు 13:** కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటాను సాధించి తీరాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి న్యాయ నిపుణులను, ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. కృష్ణాలో నికర జలాలైనా, మిగులు జలాలైనా, వరద జలాలైనా సరే.. తెలంగాణాకు చెందాల్సిన నీటివాటాలో ఒక చుక్క నీరు కుడావదులుకునేది లేదని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 904 టీఎంసీల నీటి వాటాను సాధించుకునేందుకు పట్టుబట్టాలన్నారు. అందుకు అవసరమైన ఆధారాలన్నీ వెంట ఓనే సిద్ధం చేసి న్యాయ నిపుణులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24, 25 తేదీల్లో ఢిల్లీలో కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ విచారణలో తెలంగాణ తుది వాదనలు వినిపించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

మిగతా 2 లో



## కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు

02

# ఎక్సైజ్ సిబ్బందికి ఆయుధాలు ఇస్తాం

- సమర్థంగా విధులు నిర్వహించాలి
- మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలి
- నకిలీ, కల్తీ మద్యాన్ని ఉపేక్షించం
- అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి



02

ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు.



## గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు

03



## యూపీపీఎస్సీ తరహాలోజాబ్ క్యాలెంటర్

- బీజేపీ అధ్యక్షుడు రామ్ డిమాండ్

03

## నగరంలో పలుచోట్ల వర్షం

03



TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..



# మావోయిస్టు అగ్రనేత సుజాతక్క లొంగుబాటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన ఎలియాస్ సుజాతక్క తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. గద్వాల ప్రాంతానికి చెందిన ఆమె ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా నాయకురాలు. పశ్చిమబెంగాల్‌లో 2011 జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు పార్టీ అగ్రనేత కిషన్‌జీ భార్య ఆమె. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ సౌత్ సబ్ జోనల్ బ్యూరో ఇన్‌ఛార్జిగా ఉన్నట్లు సమాచారం. సుజాతక్క 106 కేసుల్లో నిందితురాలిగా ఉన్నారు. ఆమెతో పాటు మరికొందరు మావోయిస్టులు లొంగిపోయినట్లు తెలుస్తోంది. సుజాతక్కపై రూ.కోటి రివార్డు ఉంది. సుజాతక్క లొంగుబాటు వివరాలను డీజీపీ జితేందర్ వెల్లడించారు. ఆమె స్వస్థలం గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడు. ఆమె మొదట్లో ఆర్ఎస్‌యూ, జన నాట్యమండలిలో పని చేశారు. 1996లో కమాండర్‌గా విధులు నిర్వహించారు. 2001లో రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా పనిచేశారు. అనారోగ్య కారణాలతో సుజాతక్క బయటికి వచ్చారు. ఆమెకు రూ.25 లక్షల రివార్డు అందిస్తాం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రావాలని ఆహ్వానిస్తున్నాం. మావోయిస్టులు చాలా మంది లొంగిపోతున్నారని జితేందర్ తెలిపారు.

# నీట మునిగి నలుగురి మృతి

**శాపంగా మారిన సెలవు దినం.. • మూడు కుటుంబాల్లో తీవ్ర విషాదం**









**ఉద్యమ కెరటం, ఆసిఫాబాద్/వాంకిడి :** కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ధాబా గ్రామంలోని చికిలి వాగులో శనివారం నలుగురు మునిగి మరణించగా, మూడు కుటుంబాలలో తీవ్ర విషాదం నెలకొంది. సెలవు దినం కావడం ఆ కుటుంబాలకు శాపంగా మారింది. రెండో శనివారం సెలవు దినం కావడంతో ఇద్దరు బాలికలు అదే శశికళ(10), వాడయి మహేశ్వరి(13), బాలుడు మోహరలే గణేష్(10) తల్లితో కలిసి చేనుకు వెళ్లారు. చేనులో యూరియా వేసిన తర్వాత యూరియా సంచులను కడగడానికి చికిలి వాగులో దిగి యూరియా సంచులు శుభ్రం చేస్తుండగా, ఒక సంచి నీటిలో కొట్టుకుపోతుండగా, దాని తీయడానికి గణేష్ అనే బాలుడు ప్రయత్నించి నీటిలో మునిగిపోయాడు. బాలుడిని రక్షించడానికి తల్లి మొహర్లె నిర్మల బాయి (35) వాగులోకి దిగింది. ఆమె సైతం నీటిలో కొట్టుకోపోతుండడంతో అక్కడ ఉన్న మహేశ్వరి, శశికళ ఆమెను రక్షించడానికి ప్రయత్నించి వారు కూడా నీటిలో గల్లంతయ్యారు. ఇది గమనించిన మరో బాలిక గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా, గ్రామస్తులు వచ్చి చికిలి వాగులో గాలించి మృతదేహాలను బయటకి తీశారు. అప్పటికే వారు మృతి చెందారు. నలుగురు నీటిలో మునిగి మరణించడంతో ధాబా గ్రామంలో విషాదం నెలకొంది. మూడు కుటుంబాలకు చెందిన నలుగురు క్షణాల్లోనే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అందరిని కలిచివేసింది.

# కారు దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

**ఏడుగురు నిందితుల అరెస్ట్**

**కారు డ్రైవర్ మధు సూత్రధారిగా గుర్తింపు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 13:** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారి దోపిడీని పోలీసులు ఛేదించారు. కారులో వెళుతున్న వ్యాపారిని అడ్డగించి దోచుకున్న కేసులో పోలీసులు వెంటనే దుండుగులను పట్టుకోగలిగారు. దాడికి పాల్పడిన ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు. వికారాబాద్ వెళ్లి నగదు తీసుకొస్తున్న విషయాన్ని మధు తన గ్యాంగ్‌కు చెప్పాడు. అనంతరం మధు, సాయిబాబాపై దాడి చేసినట్లు నటించి దుండగులు నగదు బ్యాగుతో పరారయ్యారని పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ వికారాబాద్‌లో తనకు రావాల్సిన రూ.40 లక్షల కోసం డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం పంపారు. వారిద్దరూ డబ్బు తీసుకొని కారులో తిరుగు ప్రయాణ మయ్యారు. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే ఓ కారు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఆ తర్వాత నిందితులు.. తుపాకీ, కత్తితో బెదిరించి డబ్బులు దోచుకెళ్లారు. అయితే కొద్దిదూరం వెళ్లాక నిందితుల కారు బోల్తాపడటంతో రూ.8.5 లక్షలు వదిలేసి మిగిలిన డబ్బుతో పరారయ్యారు. నిందితుల కోసం పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టి పట్టుకున్నారు.



# కృష్ణా జలాల వాటాలో రాజీలేదు

మొదటి పేజీ తరువాయి

స్వయంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి ఈ విచారణలో పాల్గొంటారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణా ప్రభుత్వం అనుసరించాల్సిన వైఖరిపై శనివారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రితో పాటు- ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సి.ఎస్.వైద్యనాథన్, కేంద్ర జలసంఘం -మాజీ ఛైర్మన్ కె.వోహ్రా, ఇరిగేషన్ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ పాటిల్, ఇ.ఎన్.సి. అంజద్ హుస్సేన్, సీఎంవో సెక్రెటరీ మాణిక్ రాజ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇంతకాలం కృష్ణా నదీ జలాల్లో జరిగిన అన్యాయానికి అడ్డుకట్ట వేసి, మనకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును దక్కించుకునేలా సమర్థవంతమైన వాదనలు వినిపించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి న్యాయ నిపుణులకు పలు సూచనలు చేశారు. అందుకు అవసరమైన సాక్ష్యాధారాలన్నీ ట్రిబ్యునల్ కు సమర్పించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి ఇప్పటివరకు కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టులు, నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టులు, అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు, నిర్లక్ష్యంగా వదిలేసిన ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్ ముందు ఉంచాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన జీవోలు, మెమోలు, డాక్యుమెంట్లన్నీ సిద్ధంగా ఉంచుకోవాలని, అప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల వివరాలన్నీ ట్రిబ్యునల్కు అందించాలని చెప్పారు. గత ప్రభుత్వం కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాలను సాధించకపోగా ఏపీకి 512 టీఎంసీలు కట్టబెట్టి, 299 టీఎంసీల వాటాకు ఒప్పుకొని తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని ఈ సందర్భంగా చర్చకు వచ్చింది. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 299 టీ-ఎంసీల వాటాకు ఒప్పుకున్న విషయాన్ని ఏపీ ఇప్పుడు ట్రిబ్యునల్ ముందుకు తెచ్చిందని న్యాయ నిపుణులు సీఎంకు వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోకపోవటంతో వ్యవహరించటంతో ఈ పరిస్థితి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. గడిచిన పదేండ్లలో



అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం కృష్ణా జలాల్లో న్యాయపరంగా రావాల్సిన నీటి కోటా సాధించటంలో దారుణంగా విఫలమైందన్నారు. కృష్ణాపై తలపెట్టిన పాలమూరు నుంచి డిండి వరకు ప్రాజెక్టులన్నింటినీ పెండింగ్లో పెట్టిందన్నారు. నీటి వాటాల విషయంలో తీరని ద్రోహం చేసిందన్నారు. దిగువ రాష్ట్రాల హక్కులతో పాటు నదీ వాటాల పంపిణీ న్యాయ సూత్రాల ప్రకారం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రానికి కృష్ణాలో 904 టీ-ఎంసీల నీటి వాటా రావాల్సి ఉందని, అందుకు అనుగుణంగా వాదనలు సిద్ధం చేయాలని సీఎం స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉదాసీనంగా వ్యవహరించటంతో ఏపీ ప్రభుత్వం కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకు పోయిందని, ఆ విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకురావాలని సీఎం చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ నిండకముందే, పోతిరెడ్డిపాడు నుంచి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా రోజుకు పది టీ-ఎంసీల నీటిని ఏపీ మళ్లిస్తుందని, ఇతర బేసిన్లకు తరలించుకుపోతోందని అన్నారు. ఎక్కడపడితే అక్కడ కాల్వల సామర్థం పెంచుకోవటంతో పాటు- పట్టిసీమ, పులిచింతల, చింతలపాడు వరకు ఏపీ అక్రమంగా నీటిని తరలిస్తున్న అంశాలన్నీ ఆధారాలతో సహా ట్రిబ్యునల్కు నివేదించాలని, అందుకు సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా మళ్లించటంతో శ్రీశైలం, నాగార్జునసాగర్ తో పాటు- పులిచింతల వద్ద ఉన్న జల విద్యుత్తు ప్రాజెక్టులు మూత పడే ప్రమాదం ముంచుకు వచ్చిందన్నారు. తక్కువ ఖర్చుతో ఉత్పత్తయ్యే జల విద్యుత్తు ఉత్పత్తికి విఘాతం కలుగుతోందన్నారు. ఈ విషయాలన్నీ ట్రిబ్యునల్ ఎదుట వాదనలుగా వినిపించాలని సీఎం ఆదేశించారు. కొత్తగా ఏర్పడ్డ రాష్ట్రం కావటంతో తెలంగాణకు రావాల్సిన హక్కులు, నీటి వాటాలను సాధించుకునేందుకు అన్ని అర్హతలున్నాయని సీఎం అన్నారు. సాగునీటి, తాగునీటి అవసరాలతో పాటు- మెట్ట ప్రాంతం, కరువు ప్రాంతమైన ఉమ్మడి మహబూబ్నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు కృష్ణా జలాలు తప్ప గత్యంతరం లేదనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఇప్పటి వరకు తెలంగాణా ప్రాంతంలో తలపెట్టిన ప్రాజెక్టులు పూర్తి చేయక పోవడం వల్లనే కృష్ణా జలాశయాలను తెలంగాణా వినియోగించుకోలేకపోయిందని గుర్తు చేయాలన్నారు. తెలంగాణ తరపున వాదనలను వినిపించేందుకు ఇదే సరైన అవకాశమని సీఎం అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంతో పాటు-, కృష్ణా నదీ జలాల్లో రావాల్సిన వాటాల భవిష్యత్తును దిశానిర్దేశర చేసే వాదనలు కావటంతో ఈ అవకాశాన్ని ఎట్టి పరిస్థితుల్లో జారవిడుచుకోవద్దని సీఎం న్యాయ నిపుణులకు సూచించారు.

# ఎక్సైజ్ సిబ్బందికి ఆయుధాలు ఇస్తాం

**సమర్థంగా విధులు నిర్వహించాలి • మాదకద్రవ్యాలకు అడ్డుకట్టవేయాలి**

**నకిలీ, కల్తీ మద్యాన్ని ఉపేక్షించం • అధికారులతో సమీక్షలో మంత్రి జూపల్లి**



**హైదరాబాద్, సెప్టెంబరు 13:** ఎక్సైజ్ సిబ్బంది సమర్థంగా విధులు నిర్వహించేందుకు అవసరమైతే వారికి ఆయుధాలు ఇస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. గంజాయి, డ్రగ్స్, నాటు-సారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్ శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు. హైదరాబాద్‌లోని ఆబ్కారీ భవన్లో రాష్ట్ర ఆబ్కారీ, ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం కీలక సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్ హడల్ప్ట్రేషన్ వంటి సమస్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. మంత్రి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని, ఎక్కడైనా కల్తీ మద్యం లేదా డ్రగ్స్ లాంటి అక్రమ కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని అధికారులకు స్పష్టంగా హెచ్చరించారు. గతంలో చోటు-చేసుకున్న ఘటనలపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. చర్లపల్లి ఘటనపై వస్తున్న వార్తలకు మంత్రి సమాధానం ఇచ్చారు. అక్కడ 12 వేల కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ పట్టుబడ్డాయన్న వార్తలు వాస్తవం కాదని, నిజానికి 3 నుండి 4 కోట్ల వరకు మాత్రమే ఉన్నట్లు- అంచనా వేశామని ఆయన స్పష్టం చేశారు. ఆ ప్రదేశం పెద్ద ఫ్యాక్టరీ కాకుండా చిన్న షెడ్ మాత్రమేనని, అక్కడ కొంతమంది డ్రగ్స్ తయారీ చేసి ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న సమయంలో పట్టుకున్నామని వివరించారు. ప్రభుత్వ పరువు పెంచే విధంగానే వ్యవహరించాలని, ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే చర్యలను సహించబోమని మంత్రి జూపల్లి స్పష్టం చేశారు. ఎవరైనా తప్పు చేసినా వదిలేది లేదని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# కొండాసురేఖ-నాయిని మధ్య మళ్లీ విభేదాలు

**ఇద్దరు ధర్మకర్తల నియామకంపై నాయిని ఫిర్యాదు**

**వరంగల్, సెప్టెంబర్ 13:** వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు మళ్లీ ముదురుదుతున్నాయి.

భద్రకాళీ ఆలయ పాలకమండలి కమిటీ- విషయంలో మంత్రి కొండా సురేఖ , వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య చిచ్చురేగింది. తన నియోజకవర్గంలోని ఆలయంలో తనకు సమాచారం ఇవ్వకుండా ఇద్దరు ధర్మకర్తలను నియమించడంపై ఎమ్మెల్యే మండిపడుతున్నారు. కొండ సురేఖ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, ఇలాగే కొనసాగితే నష్టం జరుగుతుందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా ఆలయ పాలక మండలి సభ్యులను ఎలా నియమిస్తారని అని ప్రశ్నించారు. దేవాదాయశాఖకు మంత్రి అయినంత మాత్రానా ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. తన నియోజకవర్గంలో మంత్రి పెత్తనం ఏంటని ధ్వజమెత్తారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంభిస్తే తాను చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు.

# బూర్గుల చిరస్మరణీయ నేత

**వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకున్న సిఎం**

**హైదరాబాద్,సెప్టెంబరు 13 :** డాక్టర్. బూర్గుల రామకృష్ణారావు హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా చిరస్మరణీయుడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బహు భాషావేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, రాజనీతిజ్ఞుడిగా రాష్ట్రానికి అందించిన సేవలను ఆయన వర్థంతి సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. రెవెన్యూ మంత్రిగా వినోబా భావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించి భూ-సంస్కరణలకు నాంది పలికారన్నారు. బూర్గుల గారి రాజకీయం, న్యాయ వ్యవస్థలపై అవగాహన, ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధత నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో విశిష్టమైన సేవలందించారని ఆయనను గుర్తుచేసుకున్నారు.

# వనదుర్గ ఆలయానికి వరదపోటు

**మరోమారు ఆలయం మూసివేత**

**మెదక్,సెప్టెంబరు13 (ఆర్ఎన్ఎ):** జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వన దుర్గమ్మ ఆలయం వద్ద వరద ప్రవాహం మరోసారి పెరిగింది. జిల్లాలో కురిసిన భారీ వర్షానికి మంజీరానదిలో వరద ఉధృతి పెరిగింది. గర్భగుడి ముందు నుంచి వరద ప్రవహిస్తున్నది. దీంతో ఆలయాన్ని మరోసారి అధికారులు మూసివేశారు. ఇటీవలే కురిసిన వర్షాలకు దాదాపు నెల రోజులుగా మూతపడిన ఈ ఆలయం మూడ్రోజుల క్రితమే అమ్మవారి మూలవిరాట్ దర్శనాలు పునః ప్రారంభమయ్యాయి. ఇంతలోనే మరోసారి వరద పెరగడంతో ఆలయాన్ని మూసివేయాల్సి వచ్చింది. శనివారం తెల్లవారుజామున అర్చకులు అమ్మవారికి అభిషేకం చేపట్టి సహస్రనామార్చన, కుంకుమార్చన అనంతరం ఆలయాన్ని మూసివేశారు. దుర్గామాతకు రాజగోపురంలో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు రాకుండా కట్టడి విధించారు.

# లోయర్ మానేర్ డ్యామ్‌లో వలకు చిక్కిన అరుదైన చేప

**కరీంనగర్, సెప్టెంబరు 13:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో లోయర్ మానేర్ డ్యామ్ లో వలకు అరుదైన భారీ చేప చిక్కింది. రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన బోల్ల భూమయ్య అనే మత్స్యకారుడు రోజువారి లాగే చేపలు పట్టేందుకు శనివారం ఉదయం మానేరు డ్యామ్ కు వెళ్ళాడు. ఈ క్రమంలో తన వలలు తీస్తుండగా ఎర్ర రంగులో ఉన్న వెరైటీ- చేప భారీ సైజులో కనిపించడంతో పైకి తీసి గమనించాడు. ఇట్లాంటి చేప ఇప్పటివరకు లోయర్ మానేరు రిజర్వాయర్ లో కనిపించలేదని మత్స్యకారులు తెలిపారు. ఇది ఉత్తర ప్రదేశ్ కు చెందిన చేపగా పలువురు చెబుతున్నారు. ఈ వెరైటీ- చేప చూసేందుకు గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు.

# గ్రూప్ -1 అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ

- గ్రూప్-1పై అప్పీల్‌కు వెళ్లాలనుకోవడం దుర్మార్గం
- నిరుద్యోగుల పక్షాన అసెంబ్లీలో పోరాడుతాం
- నిరుద్యోగ మేళాలో ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్ధిపేట, సెప్టెంబరు 13:** గ్రూప్ వన్ పరీక్ష అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మాజీ మంత్రి బిఆర్ఎస్ నేత హరీశ్ రావు డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అశోక్‌నగర్‌లో కూర్చోబెట్టి హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. నిరుద్యోగుల పక్షాన పోరాటం చేస్తామని.. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని.. మీకు న్యాయం జరిగే వరకూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్దిపేటలో మెగా జాబ్ మేళా కార్యక్రమానికి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్-1లో ఉద్యోగానికి మంత్రులు, అధికారులు లక్షల రూపాయలు నిరుద్యోగుల వద్ద లంచం అడిగారని చెబుతున్నారని ఆయన మండిపడ్డారు. తప్పును సరిదిద్దుకోకుండా మరోసారి అప్పీల్‌కి వెళ్లాలని ప్రభుత్వం భావించడం సిగ్గుచేటని అన్నారు. హైకోర్టు తీర్పుపై అప్పీల్ కు వెళ్లాలనుకోవడం సిగ్గు చేటు అని తప్పుదిద్దుకోకుండా అప్పీల్ కి వెళ్లాలనుకోవడం సరికాదని విమర్శించారు. పట్టుదలతో కృషి చేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని హరీశ్ పేర్కొన్నారు. చాలా మందికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే బాగుండు మంచి ఉద్యోగం వస్తేనే బాగుండు అని అనుకుంటారు. తప్పులేదు అలా అనుకోవడంలో.. కానీ జీవితంలో మొదటి అడుగు పడడం అనేది చాలా ముఖ్యమని పేర్కొన్నారు. సిద్దిపేట దాటి హైదరాబాదులో ఉద్యోగం చేస్తేనే మీకు అనుభవం వస్తుంది. ఉద్యోగం కోసం మీరు ఊరుదాటి వెళితే మీకు ప్రపంచం అర్ధమవుతుంది. పోటీ ప్రపంచంలో నువ్వెక్కడున్నావు, ఎక్కడ నిలబడ్డావు, ముందుకు సాగాలంటే ఏం చేయాలనే విషయాలతో మీ ఆలోచన విధానంలో మార్పు వస్తుంది. కష్టం విలువ తెలుస్తుంది.. డబ్బు విలువ తెలుస్తుందని హరీశ్ తెలిపారు. ఉన్నత ఉ ద్యోగానికి, ప్రభుత్వ ఉద్యోగానికి ప్రయత్నం చేస్తూ ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోండని యువతకు తెలిపారు.

# యూపీపీఎస్సీ తరహాలో జాబ్ క్యాలెంటర్

## బీజేపీ అధ్యక్షుడు రామ్ డిమాండ్



**హైదరాబాద్,సెప్టెంబరు 13:** యూపీపీఎస్సీ తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ (టీజీపీఎస్సీ) కూడా జాబ్ క్యాలెండర్ రూపొందించి ప్రతి ఏడాది పరీక్షలు నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగులు ఆమరణ నిరాహార దీక్షకు దిగక ముందే నోటిఫికేషన్ల విషయంలో స్పష్టత ఇవ్వాలని ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు. గ్రూపు 1, గ్రూపు 2 పరీక్షలు పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. వేలాది మంది నిరుద్యోగులు హైదరాబాద్, అశోక్ నగర్ లైబ్రరీ వద్ద,అఫ్జల్‌గంజ్ లైబ్రరీ వద్ద ఇంకా వివిధ ఇనిస్టిట్యూట్స్ వద్ద రాత్రింభవళ్ళు చదువుతూ ఉద్యోగాల కోసం వేచి చూస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు నిరుద్యోగులకు అన్యాయం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తున్నదని ఆయన విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం, 70 వేల ఉద్యోగాలు ఇచ్చామంటూ మాటలు చెప్పడమే తప్ప నియామకాలకు సంబంధించి లెక్కలు చూపించడం లేదని ఆయన విమర్శించారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఆ ప్రకారం నియామకాలు చేపట్టాలని రాంచందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి ఔదార్యం

- అంధ బాలుడి కుటుంబానికి అండ
- ఏడున్నర లక్షల చెక్కు అందచేత



**సంగారెడ్డి, సెప్టెంబరు 13:** సామాజిక సేవా కార్యక్రమాల్లోనే కాదు.. ఉదారతలో సైతం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి అలియాస్ జగ్గారెడ్డి ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్న అంధ బాలుడి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లోంకా తండాకు చెందిన వికాస్ నాయక్ మూడేళ్ల వయస్సులో అనారోగ్యం బారిన పడ్డాడు. దీంతో అతడు కంటి చూపును కోల్పోయాడు. అతడి తల్లిదండ్రులు ఎన్ని ఆస్పత్రులకు తిరిగినా..వికాస్‌కు చూపు మాత్రం రాలేదు. ప్రస్తుతం నిజామాబాద్‌లోని అంధుల పాఠశాలలో వికాస్ ఐదో తరగతి చదువుతున్నారు. ఇక అతడికి చూపు లేకున్నా వికాస్ నాయక్.. గాయకుడిగా రాణిస్తున్నాడు. అయితే వికాస్ నాయక్ తండ్రికి రెండు కిడ్నీలు పాడైపోయి.. మంచం పట్టాడు. వికాస్ కంటి చూపు కోసం.. అతడి తండ్రి చికిత్స కోసం ఆ కుటుంబం భారీగా అప్పు చేసింది. దీంతో అసలుతోపాటు వడ్డీ సైతం భారీగా పెరిగిపోయింది. అప్పు వడ్డీ కలిసి.. దాదాపు రూ. 6 లక్షలకుపైగా దాటింది. ఈ నేపథ్యంలో ఇటీవల వికాస్ కుటుంబ సభ్యులు.. జగ్గారెడ్డిని కలిసి కుటుంబ పరిస్థితిని వివరించి.. తమకు సహాయం చేయాలంటూ జగ్గారెడ్డికి అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో శనివారం సంగారెడ్డిలోని తన నివాసానికి వికాస్ కుటుంబాన్ని జగ్గారెడ్డి పిలుపించుకున్నారు. ఈ సందర్భంగా రూ. 7.50 లక్షల చెక్కును వికాస్ కుటుంబానికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా అంధుడైన వికాస్ గానం చేసిన పాటలకు జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వికాస్‌కు స్మార్ట్ ఫోన్‌ను కొనుగోలు చేసి అందజేశారు. తాను ఇచ్చిన నగదుతో అప్పు తీర్చడమే కాకుండా.. యూట్యూబ్ చానల నిర్వహించుకునేందుకు మిగిలిన మొత్తాన్ని వినియోగించాలంటూ వికాశ్ కుటుంబ సభ్యులకు పీసీసీ వర్కిగ్ ఆ డబ్బుతో అప్పును పూర్తి తీర్చడమే కాకుండా యూట్యూబ్ ఛానల్ నిర్వహణకు మిగిలిన మొత్తాన్ని వెచ్చించాలని వికాస్‌కు సూచించారు. ఈ సందర్భంగా వికాస్ మాట్లాడుతూ.. బాగా చదువుకుని కలెక్టర్ అవడమే తన లక్ష్యమని వికాస్ నాయక్ ఈ సందర్భంగా జగ్గారెడ్డికి వివరించారు. అనంతరం స్వయంగా ఆయనే కారును ఏర్పాటు- చేసి వికాస్ నాయక్ కుటుంబాన్ని వారి స్వస్థలానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పంపించారు.

# నగరంలో పలుచోట్ల వర్షం



**హైదరాబాద్,సెప్టెంబరు13 :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. వర్షానికి రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు- ప్రాంతాలు నీట మునిగే పరిస్థితికి చేరుకున్నాయి. నగరంలో కొన్ని గంటల నుంచి నిరంతరాయంగా కురుస్తున్న వర్షంతో రహదారులపై నీరు చేరింది. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే టైం కావడంతో వాహనదారుల ఇక్కట్లు- పడుతున్నారు. రాగల రెండు గంటల్లో ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు- వాతావరణ శాఖ హెచ్చరించింది. నగరంలోని సికింద్రాబాద్, బేగంపేట్, రసూల్‌పుర, సోమాజిగూడ, మల్కాజ్‌గిరి, కంటోన్మెంట్, తిరుమలగిరి, అల్వాల్‌లో వర్షం కురుస్తోంది. నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. ఈ మేరకు నగరవాసులు అప్రమత్తంగా ఉండాలంటూ.. జీహెచ్ఎంసీ హెచ్చరికలు జారీ చేసింది. కాగా, జీహెచ్ఎంసీ, హైడ్రా మాన్సూన్ బృందాలు సహాయక చర్యలకు సిద్ధం అవుతున్నాయి. నగరంలో ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొన్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడటంతో ఈ వర్షాలు మొదలయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో ఉ రుములతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# తెలంగాణకు కాళేశ్వరమే జీవధార

- మా రిపోర్టును ఘోష్ కమిషన్ తొక్కిపెట్టింది
- రిటైర్డ్ ఇంజినీర్ దామోదర్ రెడ్డి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు,ఇంజనీర్లు




**హైదరాబాద్ సెప్టెంబర్ 13 :** రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం కాకుండా రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు, రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని సాగు నీటి రంగ నిపుణులు, రాజకీయనాయకులు సూచించారు. తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే జీవధార అని స్పష్టం చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టులో కొన్ని ఇబ్బందులు వచ్చినా ఇప్పుడు కూడా యథాతథంగా నీటిని వినియోగించుకోవచ్చని వారు సూచించారు. గత ప్రభుత్వాన్ని నిదించడమే లక్ష్యంగా కాళేశ్వరం ప్రాజెక్టును ఫెల్యూయర్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని రిటైర్డ్ ఇంజినీర్లు, సమావేశంలో పాల్గొన్న వక్తలు అభిప్రాయ పడ్డారు. సీనియర్ జర్నలిస్టు ఎ.రమణ కుమార్ అధ్యక్షతన సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శనివారం 'గోదావరి జలాలు-కాళేశ్వరం ప్రాజెక్టు' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణ నీళ్లపై కుట్ర జరుగుతున్నదని, ఈ కుట్రలో బీజేపీ, టీడీపీ, కాంగ్రెస్ లు భాగమని సమావేశంలో పాల్గొన్న కొందరు వక్తలు అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ మెడిగడ్డలో కుంగిన పిల్లర్లను బూచీగా చూపి గోదావరి జలాలను బనకచర్లకు తరలించుకు పోయే కుట్రను రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ ప్రాంతీయ అస్తిత్వం లేకుండా చేస్తే ఇక్కడి వనరులను దోచుకోవచ్చని చంద్రబాబు ప్రయత్నాలు చేస్తుంటే, దానికి రేవంత్ రెడ్డి సహకరిస్తున్నారని అన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని తెలిసినా ఉదేశ్యపూర్వకంగా దానిని తెరపైకి తెస్తున్నారని క్రాంతి కిరణ్ అన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న రిటైర్డ్ ఇంజనీర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు కాళేశ్వరం ప్రాజెక్టు మాత్రమే లైఫ్ లైన్ అన్నారు. మెడిగడ్డనుంచి మిడ్ మానేరుకు కాలువల ద్వారా కానీ, టన్నెల్ ద్వారా కానీ నీటిని తరలించే అవకాశం లేనందునే అన్నారం, సుందిళ్ళ రిజర్వేషన్లను నిర్మించాల్సి వచ్చిందని అన్నారు. పి.సి ఘోష్ కమిషన్ కు తాము ఇచ్చిన నివేదికను తొక్కి పెట్టారని రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ దామోదర్ రెడ్డి అన్నారు. ఘోష్ కమిషన్ నివేదికలో తాము చెప్పిన అంశాలు కానీ, ఇచ్చిన నివేదికలోని విషయాలు కానీ లేవని దామోదర్ రెడ్డి చెప్పారు. మరో రిటైర్డ్ ఇంజనీర్ టి.వెంకటేశం మాట్లాడుతూ ఇప్పుడు నీళ్లల్లో తెలంగాణకు అన్యాయం జరిగే పరిస్థితి వచ్చిందన్నారు. మనకు కేటాయించిన 969 టీఎంసీ నీటిలో 300 టీఎంసీలు కూడా వాడుకోలేదన్నారు. గోదావరిలో మనకు కేటాయించిన నీటిని సంపూర్ణంగా ఉపయోగించుకోవాలంటే కాళేశ్వరం ఒక్కటే మనకు మార్గం అన్నారు. తెలంగాణ రైతాంగానికి మేలు జరగాలంటే అది కాళేశ్వరం ద్వారా మాత్రమే సాధ్యమౌతుందని అన్నారు. ఇప్పుడు కూడా యథాతథంగా బ్యారేజీల ద్వారా మినిమమ్ లెవల్స్ మెయింటేన్ చేస్తూ నీటిని లిఫ్ట్ చేయవచ్చునని అన్నారు. మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండె కాయ లాంటిదని, కరువు వచ్చినప్పుడు కాళేశ్వరం లైఫ్‌లైన్‌గా పనిచేస్తుందని అన్నారు. శ్రీరాంసాగర్,నిజాంసాగర్, సింగూర్ లకు ఆగస్టులోనే నీళ్లు వస్తాయని పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా తాము నివేదిక ఇచ్చామని, తెలంగాణకు కాళేశ్వరమే లైఫ్ లైన్ అని చెప్పామని వారు స్పష్టం చేశాం. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, మాజీ ఎం.పి బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ఎల్లంపల్లి నుంచి నీటిని వాడుకునే అవకాశం ఉన్నా మెడిగడ్డ నిర్మించారని అన్నారు. నీటి కోసం, భూమి కోసం ఎన్ని లక్షల కోట్లు ఖర్చు చేసినా తప్పులేదని, కానీ ప్రజా ధనం వృధా కావొద్దని అన్నారు. తానూ కేసీఆర్ శిష్యున్నేనని, ఆ యూనివర్సిటీలోనే చదువుకొని వచ్చానని బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సిపిఎం నాయకులు సాగర్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టేందుకు మొత్తం ఖర్చు లక్షకోట్లే కాలేదని, అయినా లక్ష కోట్లు తిన్నారంటూ ప్రచారం చేయడం హాస్యాస్పదం అన్నారు. ప్రజల ప్రయోజనాలకంటే రాజకీయ ప్రయోజనాలే ఎక్కువయ్యాయని అన్నారు. తెలంగాణలో వరి ధాన్యం, పంటల ఉత్పత్తి పెరిగిందంటే అది కేసీఆర్ ప్రభుత్వం కృషివల్లనే అని సిపిఎం నాయకుడు సాగర్ అన్నారు. ఈ రోజు తెలంగాణ వరిధాన్యం పండించడంలో అగ్రభాగాన ఉందంటే గత ప్రభుత్వ చెరువుల పునరుద్ధరణ వల్లే అని, రైతులకు ఉ చిత కరెంటు, చెరువుల పునరుద్ధరణ గత ప్రభుత్వ హాయంలో జరిగిందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో 24 గంటలు రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వడం లేదని సిపిఎం నేత అన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో నీటిపారుదలరంగ నిపుణులు వి.ప్రకాష్, సీపీఎం నేత సారంపల్లి మల్లారెడ్డి, సీపీఐ నేత పశ్య పద్మ, రైతు నాయకుడు, మాజీ జెడ్పీటీసీ సంజీవ్ నాయక్, సీనియర్ జర్నలిస్టులు నర్రా విజయ్, శివారెడ్డి, రాము, హెస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల పోరాటం

## బీబీపేటలో పోలీస్ స్టేషన్‌లో టోకెన్ల పంపిణీ



**కామారెడ్డి,సెప్టెంబరు13:** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఎదుట శనివారం యూరియా కోసం రైతుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వందల మంది రైతులు ఒకేసారి పంపిణీ కేంద్రానికి వచ్చారు. వారిని పోలీసులు అదుపు చేయలేకపోయారు. ఒక దశలో పోలీసులపైనా అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రైతులను స్థానిక పోలీస్ స్టేషన్‌కు పిలిపించి.. పోలీసుల సమక్షంలో టోకెన్లు అందజేశారు. అనంతరం పీఏసీఎస్ వద్ద 930 యూరియా బస్తాలను రైతులకు అందించారు. పోలీస్ స్టేషన్ వద్ద టో కెన్లు తీసుకునే సమయంలో మల్కాపూర్‌కు చెందిన రైతు అంబల్ల చిన్నరేకయ్య ఫిట్స్ వచ్చి పడిపోవడంతో ఆందోళన నెలకొంది. ఆయన్ను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తరలించారు. ఆయన కోలుకున్నట్లు స్థానికులు తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు రప్పించి టోకెన్లు ఇవ్వడం ఏంటని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని అదుపులోకి తేవడానికి తాము పోలీస్ స్టేషన్‌కు రప్పించామని పోలీసులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల రైతులకు యూరియా కష్టాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా చేగుంటలోని రైతు వేదిక వద్ద వర్షంలో సైతం అన్నదాతలు బారులు తీరారు. చేగుంట రైతు వేదికకు 1500 వందల యూరియా బస్తాలు వచ్చాయన్న సమాచారంతో రైతులు భారీగా తరలివచ్చారు. తిండీతిప్పలు మాని యూరియా కోసం వస్తే.. ఒకే బస్తా ఇస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## సంపాదకీయం



# విమోచన అంటే ఉలికిపాటు ఎందుకో?

తెలంగాణ విమోచన అనగానే పాలకులు ఉలిక్కిపడుతున్నారు. ఏదో పేరు పెట్టి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని కూడా జరుపుకోవడానికి జడుస్తున్న నేతలు ఉన్నందుకు మనం సిగ్గుపడాలి. బాజాప్తా ఎందుకు విమోచన జరపలేక పోయారో తగ పాలకులు, నేటి పాలకులు సమాధానం ఇచ్చుకోవాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశత్వం మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాంను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరపున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచకాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేధం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాలపై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్దం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యా నికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పుడు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13-17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందించారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని ఆనాడు ప్రస్తావించిన విషయాన్ని మరచిపోయారు.

# దేశానికి మణిహారం మణిపూర్

- మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేస్తాం
- రూ.7 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- మణిపూర్ బాధితులకు పరామర్శ
- శాంతియుతవాతవరణంతోనే అభివృద్ధి సాధ్యం
- రెండేళ్ల తరవాత మణిపూర్‌లో పర్యటించిన ప్రధాని మోడీ



**ఇంఫాల్,సెప్టెంబరు13:** మణిపూర్ పేరులోనే మణి ఉంద ని, అది దేశానికే మణి వంటిదని, మణిపూర్ దేశానికి ప్రకృతి ఇచ్చిన బహుమతి అని ప్రధాని మోడీ కొనియాడారు. మణిపూర్‌ను వేగంగా ప్రగతి పథంలో పయనింపజేస్తాం అని మణిపూర్ కోసం రూ. 7వేల కోట్ల ప్రాజెక్టులను ప్రా రంభిస్తున్నామని తెలియజేశారు. మణిపూర్‌ను దేశంతో అనుసంధానం చేసే ప్రాజెక్టులు చేపడుతున్నామని, రైలు, రోడ్డు మార్గాల కోసం మణిపూర్ కు నిధులు కేటాయిస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల హెలికాప్టర్‌లో రావడం సా ధ్యపడలేదని నరేంద్ర మోడీ తెలిపారు. రోడ్డు మార్గంలో మణిపూర్‌కు వచ్చానని అన్నారు. చాలాకాం తరవాత మణిపూర్ లో మోడీ పర్యటించారు. మణిపూర్ లో అల్లర్ల బాధితులను పరామర్శించారు. ఇంపాల్, చురాచంద్ పుర్ లో పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మణిపూర్ లో అల్లర్ల బాధిత కుటుంబాల చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా మణిపూర్ బహిరంగ సభలో మాట్లాడారు. రోడ్డు మార్గంలో వచ్చేటప్పుడు తనకు తమరు పలికిన స్వాగతం మర్చిపోలేనని, మువ్వెన్నల జెండాలు చేతబట్టి తనకు ఘనంగా స్వాగతం పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. రూ.8 వేల కోట్ల తో జాతీయ రహదారుల పనులు వేగంగా కొనసాగుతున్నా యని, మణిపూర్ లో రైల్ కనెక్టివిటీ-భారీగా పెంచుతున్నామని మోడి పేర్కొన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవత రించబోతుందని చెప్పారు. ప్రస్తుతం మణిపూర్ చేపడుతున్న ప్రాజెక్టులతో మౌలిక సదుపాయాలు, వైద్యసేవలు మెరుగవుతాయని, ఈశాన్య రాష్ట్రాల్లోదశాబ్దాలుగా అనేక వివాదాలు, ఉద్యమాలు ఉన్నాయని అన్నారు. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి నెలకొంటోందని, శాంతి స్థాప ఓన ద్వారానే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. శాంతి స్థాపన ద్వారా తమ భావితరాల భవిష్యత్తు బావుంటుదని, మణిపూర్ ప్రజల వెంట భారత ప్రభుత్వం ఉందని మోడి స్పష్టం చేశారు. జాతుల మధ్య ఘర్షణలకు కేంద్రమైన చురాచంద్‌పూర్ జిల్లాకు చేరుకున్నారు. అక్కడ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. హింసాత్మక ఘటనల వల్ల నిరాశ్రయులైన వారితో మాట్లాడారు. 2023లో ఈ ఘర్షణలు చోటుచేసుకోగా.. రెండేళ్ల తర్వాత మోడీ ఆ రాష్ట్రానికి వెళ్లారు. శరణార్థి శిబిరాల్లో ఉన్న చిన్నారులను పలకరించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఓ చిన్నారి కానుకగా ఇచ్చింది. రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని వారికి హామీ ఇచ్చారు. తర్వాత స్థానికంగా ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో మాట్లాడారు.

## దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకం

- యువత భాగస్వామ్యం కావాలి
- రూ.9వేల కోట్లతో అభివృద్ధి పనులు
- ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ

**గ్యాంగ్‌టక్,సెప్టెంబరు13:** దేశాభివృద్ధిలో మిజోరం భాగస్వామ్యం కీలకమని ప్రధాని మోడీ తెలిపారు. కొండమార్గంలో రైలు మార్గం కష్టతరంలో కూడుకున్నదని, సవాల్‌తో కూడిన నిర్మాణాలు అద్భుతమని కొనియాడారు. మిజోరంలో రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారు. వర్చువల్‌గా అభివృద్ధి పనులను పిఎం మోడీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ రైల్వే లైన్లు భారతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానమవుతాయని, పర్యాటక రంగంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని తెలియజేశారు. ఏ రాష్ట్రాభివృద్ధికైనా రోడ్డు, రైల్వే, పోరు కనెక్టివిటీ- ముఖ్యమని స్పష్టం చేశారు. మిజోరం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, వేగవంతమైన దేశాభివృద్ధిలో మిజోరం యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. మిజోరంలో రవాణా సౌకర్యాలు పెంచామని, నూతన రైళ్ల ప్రారంభోత్సవంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడుతాయని మోడీ వివరించారు. కష్టతరమైన కొండ ప్రాంతాల్లో రైల్వే సౌకర్యం సంతోషకరమైన విషయమన్నారు. ఇంజినీర్ల నైపుణ్యం, కార్మికుల స్ఫూర్తి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిందని ప్రశంసించారు. కఠినమైన భూభాగంతో అనేక సవాళ్లను అధిగమించి నిర్మాణం పూర్తి చేశారని మోడీ కొనియాడారు.

'మణిపూర్ ప్రకృతి ప్రసాదించిన కానుక. ఈ రాష్ట్ర ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. ఇది సాహసవంతులు పుట్టిన నేల. మణిపూర్ లో కొండలు చాలా అందంగా ఉన్నాయి. పేరులో ఉన్న మణికి అర్థం.. ఈశాన్య రత్నమని. ఈ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకువస్తాం. ఇలాంటి అందమైన ప్రాంతంలో హింస చెలరేగింది. కొత్త ఉషస్సు ప్రారంభం కానుంది. ప్రజలు శాంతి మార్గాన్ని ఎంచుకున్నారు. శాంతి చర్చలు మొదలయ్యాయి. నేను మీతో ఉన్నాను. కేంద్రం మీ వెంటే ఉంటు-ందని హామీ ఇస్తున్నాను. ఈ రాష్ట్రం శాంతికి చిహ్నంగా మారాలని కోరుకుంటున్నాను అని మోదీ అన్నారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా సభకు వచ్చిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. మెయిటీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న ప్రతిపాదనపై వచ్చిన వ్యతిరేకత 2023లో మణిపూర్‌ను హింసాత్మకంగా మార్చిన సంగతి తెలిసిందే. వారికి రిజర్వేషన్లు ఇవ్వొద్దని ఆదివాసీ తెగలు డిమాండ్ చేశాయి. మెయిటీ-లకు రిజర్వేషన్లు దక్కితే వారు తమ అటవీ ప్రాంతాల్లో ఆవాసాలు ఏర్పాటు- చేసుకోవడంతో పాటు- తమకు రావాల్సిన ఉద్యోగాల్లో వాటా తగ్గిపోతుందని వారు ఆందోళన చెందారు. ఆ నిరసనలకు చురాచంద్‌పుర్ కేంద్రమైంది. రాష్ట్రంలోని పలు అటవీ ప్రాంతాలను రిజర్వ్ ప్రాంతాలుగా ప్రకటించడంతో కొండలపై నివాసమున్నవారు ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీసం పునరావాసం కల్పించకుండా తమను తరలించడంపై నిరసన వ్యక్తంచేశారు. దీనికితోడు రిజర్వేషన్ల అంశం తెర పైకి రావడంతో నిరసనలు ఘర్షణ రూపం దాల్చాయి. ఆ క్రమంలో అమానవీయ ఘటనలు చోటుచేసుకున్నాయి. మణిపుర్‌లో చెలరేగిన అల్లర్లలో 250మందికి పైగా ప్రాణాలు కోల్పోగా కొన్ని వేల మంది నిరాశ్రయు లయ్యారు. పలువురి ఆస్తులు ధ్వంసమయ్యాయి. ఈ హింసపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న బీరెన్‌సింగ్ ఈ ఏడాది తన పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.జాతుల మధ్య హింస చెలరేగిన రెండు సంవత్సరాల తర్వాత శనివారం వెళ్లారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపుర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది. మిజోరం, మణిపుర్, అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్‌లలో మోదీ పర్యటన సాగనుంది.

## మణిపూర్‌లో ఇప్పుడా పర్యటించేది

### మోడీ పర్యటనపై ప్రియాంక పెదవివిరుపు



**వయనాడ్, సెప్టెంబరు 13:** జాతుల మధ్య ఘర్షణ జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ మణిపుర్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పర్యటనపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మణిపుర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్ట కరమన్నారు. భారత్‌లోని ప్రధానమంత్రుల సంప్రదాయం ఇది కాదంటూ విమర్శించారు. ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్తారన్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారని తెలిపారు. కానీ, మోదీ మాత్రం రెండేళ్ల తర్వాత దీన్ని పాటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. ఆయన ఇప్పటికే అక్కడ పర్యటించి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు.ఇక, మోదీ పర్యటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా తీవ్ర విమర్శలు చేశారు. కాగా.. ప్రస్తుతం ఈశాన్య రాష్ట్రాల పర్యటనలో ఉన్న మోదీ మిజోరం రాజధాని ఆయిజోల్ కేంద్రంగా రూ. 8,071 కోట్లతో కొత్తగా నిర్మించిన 51.38 కి.మీ. పొడవైన రైలు కారిడార్‌ను ప్రారంభించారు. ఈ పర్యటన దృష్ట్యా మణిపూర్ ప్రభుత్వం కట్టు-దిట్టమైన భద్రతా ఏర్పాట్లు- చేసింది.

## పహల్గాం దాడిని అప్పుడే మర్చారా?

### పాక్‌తో మ్యాచ్ ఆడడంపై బాధితుల ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 13:** ఆసియాకప్‌లో భాగంగా ఆదివారం భారత్, పాకిస్థాన్‌ల మధ్య మ్యాచ్ జరుగనుంది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత్ మ్యాచ్ ఆడవద్దని అంటూ పెద్ద ఎత్తున డిమాండ్లు వచ్చాయి. చివరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మ్యాచ్ ఆడుతామని బిసిసిఐ ప్రకటించింది. ఈ విషయాన్ని ఐసిసితో పాటు-, ఎసిసి కూడా అంగీకరించాయి. అయితే పహల్గాం దాడి బాధితురాలు ఐషాన్య ద్వివేది ఈ విషయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు క్రికెటర్లకు ఈ మ్యాచ్ ఆడటం ఇష్టం లేదని.. కానీ బిసిసిఐ వాళ్లపై ఒత్తిడి తెస్తోందని వ్యాఖ్యనించారు. అసలు మ్యాచ్‌కి బిసిసిఐ ఒప్పుకోకుండా ఉందడాల్సిందని పేర్కొన్నారు. పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలను బిసిసిఐ విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబసభ్యుల ఆవేదన అప్పుడే మర్చిపోయారా? అని స్పాన్సర్లు, క్రికెటర్లను ప్రశ్నించారు. ఈ మ్యాచ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని మళ్లీ ఆ దేశం ఉగ్రవాదులకు పోషించడానకే ఉపయోగిస్తుందని మండిపడ్డారు. మనపై దాడి మనమే వాళ్లను ప్రోత్సాహించినట్లు అవుతుందని అన్నారు. దేశ ప్రజలంతా కలసి మ్యాచ్‌ను వీక్షించకుండా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.

## మధ్యతరగతి ప్రజల సొంతింటి కల సాకారానికి నిధిని ఏర్పాటుచేయండి

### సుప్రీం ధర్మాసనం సూచన



**న్యూఢిల్లీ,సెప్టెంబరు13:** పన్ను చెల్లించే మధ్యతరగతి ప్రజల్లో చాలా మంది సొంతింటి కలలు సాకారం కాకపోవడంపై సుప్రీం కోర్టు తీవ్రంగా స్పందించింది. ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అటువంటి వాటిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రత్యేక నిధి' ఏర్పాటుపై ఆలోచన చేయాలని, అలాంటి ప్రాజెక్టులను స్వాధీనం చేసుకోవడాన్నీ పరిశీలించాలని కేంద్రానికి సూచించింది. నివాస ప్రాజెక్టు విషయంలో ఓ వివాదానికి సంబంధించిన పిటిషన్‌ను జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం విచారించింది. రియల్ డెవలపర్ల చేతిలో గృహ కొనుగోలుదారులు మోసపోకుండా లేదా దోపిడీకి గురికాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకునేందుకు ఓ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించి, దాన్ని అమలు చేసే బాధ్యత ప్రభుత్వానిదేనని పేర్కొంది. దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది. రెరా ను 'కోరలు తీసిన పులి'గా మార్చొద్దని, అవసరమైన మౌలిక సదుపాయాలు, -ట్రైబ్యునళ్లు, సమర్థమంతమైన యంత్రాంగం ఉండాలని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అప్పుడే వారి ఆదేశాలు వేగంగా, కచ్చితంగా అమలు అవుతాయని అభిప్రాయపడింది. ఈ విషయంలో ప్రభుత్వం మౌనప్రేక్షకుడిగా ఉండకూడదని హితవు పలికింది. గృహ కొనుగోలుదారులు, ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని గుర్తుచేసింది. నిలిచిపోయిన ప్రాజెక్టులను గుర్తించి, స్వాధీనం చేసుకునేందుకు నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమి-టె-డ్ (కఆఈర) లేదా సంబంధిత భాగస్వామ్య పక్షాలతో ఓ సంస్థను ఏర్పాటు-చేయడాన్ని పరిశీలించాలని సూచించింది.

# డ్రాగన్ ఫ్రూట్‌ను ఈ సీజన్‌లో తప్పకుండా తినాల్సిందే..

ఆరోగ్యంగా ఉండాలని చెప్పి చాలా మంది తమ రోజువారి ఆహారంలో భాగంగా పండ్లను తింటుంటారు. పండ్లలో మనకు అనేక రకాలు లభిస్తుంటాయి. కొన్ని ఏడాది పొడవునా లభిస్తే, మరికొన్ని పండ్లు మనకు సీజన్లలోనే అందుబాటులో ఉంటాయి. అయితే వాటిల్లో డ్రాగన్ ఫ్రూట్ కూడా ఒకటి. ఈ పండ్లను ప్రస్తుతం మన దేశంలోనూ అనేక ప్రాంతాల్లో పండిస్తున్నారు. చూసేందుకు పింక్ రంగులో ఎంతో ఆకర్షణీయంగా ఈ పండ్లు మనకు కనిపిస్తాయి. లోపలి గుజ్జు తెలుపు రంగులో చిన్నపాటి మచ్చల్లాంటి గింజలను కలిగి ఉంటుంది. ఈ పండు తియ్యగా ఉండదు. కానీ అద్భుతమైన పోషకాలను కలిగి ఉంటుంది. డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల మనకు అసలు ఏవైనా లాభాలు కలుగుతాయా..? అని చాలా మంది సందేహిస్తుంటారు. అయితే ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**రోగ నిరోధక శక్తికి..**

డ్రాగన్ ఫ్రూట్‌లో ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్, బీటాలెయిన్స్ అనబడే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ బారి నుంచి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ముఖ్యంగా చర్మ కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. దీని వల్ల ముఖంపై ఉండే ముడతలు తగ్గుతాయి. వృద్ధాప్య ఛాయలు తొలగిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఎరుపు రంగులో తొక్క ఉండే పండ్లు కూడా ఉంటాయి. వీటిల్లో బీటాలెయిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల గుండె కండరాలు, రక్త నాళాల వాపులు తగ్గిపోతాయి. గుండె పోటు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో అధికంగా ఉండే విటమిన్ సి వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇన్‌ఫెక్షన్లు తగ్గిపోతాయి. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి ఉపశమనం పొందవచ్చు. కనుక వర్షాకాలంలో డ్రాగన్ ఫ్రూట్‌ను కచ్చితంగా తినాల్సి ఉంటుంది.

**జీర్ణ వ్యవస్థకు..**

డ్రాగన్ ఫ్రూట్‌లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. డ్రాగన్ ఫ్రూట్ ప్రీ బయోటిక్ ఆహారంగా కూడా పనిచేస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందేలా చేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌ను తింటే చెడు కొలెస్ట్రాల్ తగ్గిపోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌లో ఉండే ఫైబర్ కారణంగా ఈ పండ్లను తింటే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది.

**బరువు తగ్గేందుకు..**

డ్రాగన్ ఫ్రూట్ అధిక బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుం ది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. ఇలా డ్రాగన్ ఫ్రూట్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కనుక ఈ పండ్లను తినడంలో ఎలాంటి సందేహాలకు గురి కావల్సిన పనిలేదు. ఈ పండ్లను నిరభ్యంతరంగా తినవచ్చు. డ్రాగన్ ఫ్రూట్‌ను రోజుకు ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు, అనేక లాభాలు కలుగుతాయి.





## పల్లీలను నేరుగా తినడం కన్నా మొలకెత్తించి తింటేనే ఎంతో మంచిది

పల్లీలను మనం తరచూ తింటూనే ఉంటాం. వీటితో అనేక రకాల వంటకాలను తయారు చేస్తుంటారు. కొందరు పల్లీలతో చేసే తీపి వంటకాలను ఇష్టపడతారు. ఇంకొందరు వీటితో తయారు చేసే కారం వంటకాలను ఇష్టపడతారు. పల్లీలను మసాలా కూరల్లోనూ వేస్తుంటారు. వీటితో చట్నీలను తయారు చేస్తారు. అయితే పల్లీలను ఇలా తినడం కన్నా రోజూ నీటిలో నానబెట్టి వాటిని మొలకెత్తించి తినడం ఎంతో మంచిదని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. పల్లీలను మొలకెత్తించి తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని అంటున్నారు. సాధారణ పల్లీల కన్నా మొలకెత్తిన పల్లీల్లో పోషకాల శాతం అధికంగా పెరుగుతుంది. అందువల్ల మొలకెత్తిన పల్లీలను తింటుంటే రెట్టింపు మొత్తంలో పోషకాలను పొందవచ్చు. పైగా అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు కూడా కలుగుతాయి. పలు వ్యాధుల నుంచి బయట పడవచ్చు.

**పోషకాలు అధికం..**

సాధారణ పల్లీల్లో ఉండే పలు రకాల ఎంజైమ్‌లు పల్లీలు మొలకెత్తగానే పోషకాలుగా మారుతాయి. కనుక మొలకెత్తిన పల్లీలను తింటే మేలు జరుగుతుంది. మొలకెత్తిన పల్లీల్లో ఉండే పోషకాలను శరీరం కూడా సులభంగా శోషించుకుంటుంది. దీంతో శరీరానికి పోషణ లభిస్తుంది. పోషకాహార లోపం తగ్గుతుంది. మొలకెత్తిన పల్లీల్లో పలు రకాల బి విటమిన్లు, విటమిన్ ఇ అధిక మొత్తంలో ఉంటాయి. పల్లీలను మొలకెత్తించడం వల్ల వాటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం పెరుగుతుంది. పల్లీల్లో రెస్వెరెట్రాల్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ ఉంటుంది. పల్లీలను మొలకెత్తిస్తే దీని శాతం పెరుగుతుంది. ఇది వయస్సు మీద పడకుండా చేస్తుంది. వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. దీంతో ముఖంపై, చర్మంపై ఉండే ముడతలు తగ్గిపోతాయి. యవ్వనంగా కనిపిస్తారు. అలాగే రెస్వెరెట్రాల్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను సైతం కలిగి ఉంటుంది. ఇది కీళ్ల నొప్పులు, వాపులను తగ్గిస్తుంది.

**గుండె ఆరోగ్యానికి..**

మొలకెత్తిన పల్లీల్లో ఫైటిక్ యాసిడ్ అధిక మొత్తంలో ఉంటుంది. దీని వల్ల మనం తినే ఆహారాల్లో ఉండే మినరల్స్‌ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఐరన్, జింక్, మెగ్నిషియం వంటి పోషకాలు మనకు అధికంగా లభిస్తాయి. మొలకెత్తిన పల్లీల్లో ఫైబర్ అధిక మొత్తంలో ఉండడం వల్ల ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. మబద్ధకాన్ని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఈ పల్లీల్లో మోనో అన్‌శాచురేటెడ్, పాలీ అన్‌శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతగానో సహాయం చేస్తాయి. ఈ పల్లీలను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు.

**నాన్ వెజ్ తినని వారికి..**

మొలకెత్తిన పల్లీల్లో వృక్ష సంబంధ ప్రోటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. నాన్ వెజ్ తినని వారికి ఇవి అత్యుత్తమ ప్రోటీన్లను అందిస్తాయి. ప్రోటీన్ల వల్ల కండరాలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. కణజాలం మరమ్మత్తులకు గురవుతుంది. శరీరానికి శక్తి లభిస్తుంది. ఈ ప్రోటీన్లు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. దీంతో అతి ఆకలి తగ్గుతుంది. ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. సాయంత్రం సమయంలో చిరుతిళ్లను తినే బదులు మొలకెత్తిన పల్లీలను తింటే రుచికి రుచి ఆరోగ్యానికి ఆరోగ్యం పొందవచ్చు. మొలకెత్తిన పల్లీలను తింటే వాటిల్లో ఉండే ఫైబర్ కారణంగా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా మొలకెత్తిన పల్లీలను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

## బీపీ తక్కువగా.. బ్లడ్ షుగర్ ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించండి

డయాబెటిస్ అనగానే మనలో చాలా మందికి రక్తంలో అధిక చక్కెర స్థాయిలు గుర్తొస్తాయి. కానీ ఇలాంటి వాళ్లల్లో ఒక్కోసారి బీపీ తక్కువయ్యే ప్రమాదం కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ రెండింటి కాంబో ప్రమాదాల ముప్పును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడానికి, బీపీ తగ్గడానికి వెనక కొన్ని కీలక మార్పులు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు.

**షుగర్ లెవెల్స్ పెరిగినప్పుడు..**

సాధారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం.. ఈ అదనపు చక్కెరను వదుల్చుకునేందుకు ప్రయత్నిస్తుంది. దీంతో మూత్ర విసర్జన ఎక్కువవుతుంది. ఈ క్రమంలో శరీరం నుంచి అధికంగా నీరు బయటకుపోతుంది. ఈ క్రమంలో రక్తంలో కూడా నీరు తగ్గి బీపీ తగ్గుతుంది. చివరకు రోగులు డీహైడ్రేషన్ బారిన పడతారని వైద్యులు చెబుతున్నారు. శరీరానికి, మెదడుకు ఆక్సిజన్, ఇతర పోషకాలు అందక రోగులు నిరసనపడతారు. కొందరిలో తలతిరుగుతున్నట్టు అనిపించడం, నీరసం, చూపు మసకబారినట్టు ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఇలాంటి సందర్భాల్లో



కొందరు మూర్ఛపోతారు కూడా డయాబెటిస్ రోగుల్లో కొందరికి అటానమిక్ న్యూరోపతి అనే మరో సమస్య కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ సమస్య ఉన్న వాళ్లల్లో నాడులు దెబ్బతిని బీపీపై నియంత్రణ తగ్గుతుంది. ఇలాంటి సందర్భాల్లో అకస్మాత్తుగా లేచినా, కూర్చొన్నా బీపీలో మార్పులు వచ్చి తలతిరగటం, మూర్ఛపోవడం వంటి సమస్యలు ఉంటాయి. వృద్ధుల్లో ఇలాంటి సమస్యలు ఉంటే వారు కింద పడి ఎముకలు విరిగే ప్రమాదం కూడా ఎక్కువవుతుంది.

ఇది గుండె, ఇతర అవయవాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. కాబట్టి, డయాబెటిక్ రోగులు బీపీ నియంత్రణ కోసం తగినంత నీరు తాగాలి. నిత్యం, బీపీ, చక్కెర స్థాయిలపై ఓ కన్నేసి ఉంచాలి. సడెన్‌గా లేవడం, కూర్చోవడం వంటివి చేయకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి, బీపీ పడిపోయి తలతిరుగుతున్నట్టు, మూర్ఛపోతున్నట్టు అనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు.

## బీ కేర్ ఫుల్.. ఈ అలవాట్లు జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి

జీర్ణవ్యవస్థ అనేది ఆహారాన్ని శరీరం ఉపయోగించుకోగల పోషకాలుగా విడగొట్టే అవయవాల సమూహం. ఇది నోరు, ఆహార వాహిక, జీర్ణాశయం, చిన్నపేగు, పెద్దపేగు వంటి భాగాలను కలిగి ఉంటుంది, ఇవి ఆహారాన్ని జీర్ణం చేసి, పోషకాలను గ్రహించి, వ్యర్థాలను విసర్జించడానికి సహాయపడతాయి. కానీ, జీర్ణవ్యవస్థ చెడిపోవడం వల్ల మనం చాలా సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అయితే, మన అలవాట్లలో ఏది జీర్ణవ్యవస్థ చెడిపోవడానికి కారణమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం..

**జంక్ ఫుడ్**

సక్రమంగా తినకపోవడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడి జీర్ణక్రియ లేదా గ్యాస్ వంటి సమస్యలు వస్తాయి. సమయానికి తినకపోవడం వల్ల కడుపులో భారం, అసౌకర్యం కలుగుతుంది. జంక్ ఫుడ్, వేయించిన ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తినడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఉబ్బరం లేదా మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. ఇది దీర్ఘకాలంలో తీవ్రమైన జీర్ణ సమస్యలను కలిగిస్తుంది.

**ఆహారం తినకపోడం**

రాత్రి పడుకునే ముందు ఆహారం తినడం వల్ల కడుపులో జీర్ణక్రియ సరిగ్గా జరగదు. ఆమ్లత్వం పెరుగుతుంది. ఇది నిద్రకు భంగం కలిగిస్తుంది. కడుపులో మంటను కలిగిస్తుంది.



**నూనె అధికంగా తీసుకోవడం**

నూనె, సుగంధ ద్రవ్యాలు అధికంగా తీసుకోవడం వల్ల గుండెల్లో మంట, గ్యాస్, అజీర్ణం పెరుగుతాయి. ఈ అలవాటును పదే పదే కొనసాగించడం వల్ల జీర్ణవ్యవస్థ బలహీనపడి కడుపు వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది.

**నీరు లేకపోవడం**

నీరు లేకపోవడం వల్ల ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. రోజంతా తగినంత నీరు తాగకపోవడం వల్ల ఉబ్బరం, కడుపులో అసౌకర్యం కలుగుతుంది.

**ఒత్తిడి, ఆందోళన**

అధిక ఒత్తిడి, ఆందోళన జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతాయి. దీని కారణంగా కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, గ్యాస్ వంటి సమస్యలు సర్వసాధారణం అవుతాయి.

**వ్యాయామం చేయకపోవడం**

కూర్చోవడం, వ్యాయామం చేయకపోవడం వల్ల జీర్ణక్రియ మందగిస్తుంది. ఇది బరువు పెరగడానికి దారితీయడమే కాకుండా మలబద్ధకం, కడుపులో భారం వంటి సమస్యలను కూడా కలిగిస్తుంది.

**మొబైల్ లేదా టీవీ చూడటం**

మొబైల్ లేదా టీవీ చూస్తూ తినడం వల్ల ఏకాగ్రత లోపిస్తుంది. జీర్ణక్రియ సరిగ్గా జరగదు. దీనివల్ల గ్యాస్, అజీర్ణం, ఇతర కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి. సకాలంలో చికిత్స చేయకపోతే ఇవి తీవ్రంగా మారవచ్చు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..





# 95వ సారి రక్తదానం

## యువతకు ప్రేరణగా నిలుస్తున్న జూనియర్ అసిస్టెంట్ బాబుజాన్

**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** రక్తదానం మానవతా ధర్మం అని చెప్పి చూపిస్తున్న మహ్మద్ బాబుజాన్ మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. కోరుట్ల మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న బాబుజాన్ ఇప్పటివరకు 95 సార్లు రక్తం, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్ దానం చేశారు. జగిత్యాల పట్టణంలోని సిగ్మా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నరేందర్ అనే రోగికి శుక్రవారం రాత్రి ప్లేట్‌లెట్స్ అత్యవసరంగా అవసరం ఏర్పడింది. ఈ విషయం తెలిసిన వెంటనే శాశ్వత రక్తదాత ఉదయ్ కుమార్ ద్వారా సమాచారం అందుకున్న బాబుజాన్ ఎటువంటి ఆలోచన లేకుండా వెంటనే ఆస్పత్రికి వెళ్లి ప్లేట్‌లెట్స్ దానం చేశారు. ఇది ఆయన చేసిన 95వ డొనేషన్ కావడం విశేషం. ఇప్పటి వరకు రక్తం, ప్లాస్మా, ప్లేట్‌లెట్స్ కలిపి అనేకమందికి బాబుజాన్ ప్రాణదాతగా నిలిచారు. ఎప్పుడైనా ఎక్కడైనా అవసరం ఉంటే ముందుకు రావడమే ఆయన లక్ష్యం.

# మాజీ జడ్పీటీసీకి పరామర్శ



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** వినాయక చవితి రోజున గణేష్ విగ్రహం తీసుకురావడానికి వెళ్తూ ప్రమాదవశాత్తు పెద్దపూర్ ఎస్ఆర్ఎస్పీ కెనాల్లో పడి ప్రాణాలు కోల్పోయిన మెట్ పల్లి మాజీ జడ్పీటీసీ కాటిపల్లి రాధ శ్రీనివాస్ రెడ్డి కుమారుడు శ్రీకర్ రెడ్డి మృతిచెందిన ఘటనపై కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ క్రమంలో శనివారం పెద్దాపూర్‌లోని శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకున్న ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈయన వెంట రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, టిఎవైఎస్ కోరుట్ల అధ్యక్షుడు శనిగారపు రాజేష్ తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, విషాదంలో ధైర్యంగా ఉండాలని నేతలు సూచించారు. అనంతరం శ్రీకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.

# రౌడీషీటర్‌పై పీడీ యాక్ట్ అమలు

## కరీంనగర్ జైల్‌లో నిందితుడికి ఉత్తర్వులు అందజేత

## 20 కేసుల్లో నిందితుడు శ్రీకాంత్‌ప్రమేయం



**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ కు చెందిన బండి శ్రీకాంత్‌పై పీడీ యాక్ట్ అమలు చేస్తున్నట్టు జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బండి అలియాస్ తరాల శ్రీకాంత్ అనే వ్యక్తి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ తరచు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాడన్నారు. సామాన్య ప్రజా జీవనానికి భంగం కలిగిస్తూ ఉంటే గతంలో శ్రీకాంత్ పై రౌడి షీట్ ఓపెన్ చేసి పలు మార్లు కౌన్సెలింగ్ నిర్వహించినా.. శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. దీంతో శాంతి భద్రతలకు తరుచూ విఘాతం కలిగించేలా వ్యవహరిస్తున్నందున శ్రీకాంత్ పై పీడి ఆక్ట్ నమోదు చేసి ఉత్తర్వుల కాపీని నిందితునికి కరీంనగర్ జైల్లో అందజేసి చర్లపల్లి జైలుకు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. తెలంగాణా నియంత్రణ చట్టం ప్రకారం నేరాలకు పాల్పడే వారిని నేరస్తునిగా నిర్ధారించి, ఇతని బారి నుండి ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం పి.డి.యాక్ట్ పెట్టడం జరిగిందన్నారు.ఈ నిందితునిపై గతంలో హత్య ,పలు హత్యయత్నం లు ,దొంగతనాలు,బెదిరింపులకు పాల్పడినందున 20 కేసులు నమోదు కావడం జరిగిందన్నారు.

# కోరుట్ల బీజేపీకి నాయకులు కావలెను




- కోరుట్లలో 'హార్డ్ కోర్' కార్యకర్తలు ఫుల్.. లీడర్లు నిల్!
- మెట్ పల్లిలో 'కార్యకర్తలు-నిల్'.. నాయకులు ఫుల్
- జిల్లాస్థాయి మీటింగ్ అధ్యక్షుడి స్వస్థలంలో ఎందుకో?
- ఎందుకంటే? కార్యకర్తలు ఉన్న చోటే బీజేపీ జిల్లా అధ్యక్షుడి మీటింగ్
- కాలం మారిందిగా.. పార్టీకి కార్యకర్తలే దిక్కు
- నాయకుల మధ్య పొసగని పొత్తు.. సో.. కార్యకర్తల వద్దకన్నట్టు..
- ఇదీ బీజేపీ జిల్లా పరిస్థితి!?

నాటి కాలంలో పెద్దమనుషులు అనేవాళ్లు.. 'బుద్ధి ఉన్నోడికి ఎద్దుండదు.. ఎద్దున్నోడి బుద్ధి ఉండదు.. ఇవి రెండూ ఉన్నోడికీ ఎవుసముండదూ'.. అని.! సరిగ్గా ఇలానే ఉంది 'జగిత్యాల బీజేపీ' పరిస్థితి.!! బీజేపీ జాతీయ నేతల పిలుపు మేరకు సెప్టెంబర్-17 నుంచి అక్టోబర్-2 వరకు ప్రతీ బూత్ స్థాయిలో 'సేవా కార్యశాల' నిర్వహించాలని స్పష్టమైన ఆదేశాలు అందాయి. ఇందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రతీ కార్యకర్తకూ.. నాయకుడికి మధ్య 'కో-ఆర్డినేషన్'తో ఆదేశించిన పనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చే జిల్లా స్థాయి సమావేశం ఇది.!

\- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### ఔనా.? మరేం జరిగింది?

జిల్లా అధ్యక్షుడు.. తన స్థాయిలో జిల్లా కేంద్రంలో అన్ని మండలాలు.. అన్ని మున్సిపల్ పట్టణాలు.. గ్రామాల్లో 'హార్డ్ కోర్' కార్యకర్తలు.. నాయకులు.. వీరాభిమానులను జిల్లా కేంద్రానికి రప్పించి విస్తృత స్థాయిలో సమావేశం నిర్వహించాల్సి ఉండె.! కానీ.. ఏం జరిగిందంటే.? జిల్లా కేంద్రంలో గానీ.. ఒక్క కోరుట్ల-మెట్ పల్లిలలో తప్ప జిల్లా అధ్యక్షుడికి ఎక్కడా .. ఏమాత్రం పట్టులేకపోవడంతో 'డమ్మీ' అనే ముద్ర ఉండడంవల్ల 'కార్యకర్తలు'న్న చోట మీటింగ్ పెట్టుకోవాల్సిన దుస్థితి వచ్చిందని ప్రచారం జరుగుతోంది.

### మెట్‌పల్లిలో అలా.. కోరుట్లలో ఇలా..

పార్టీది ఎంత దరిద్రమంటే.. జగిత్యాల జిల్లాలో ఒకప్పుడు 'బీజేపీ'కి మెట్ పల్లి నియోజకవర్గానికి కంచుకోటగా ఒక బలమైన ముద్ర ఉండేది. హోంశాఖ కేంద్ర సహాయమంత్రి చెన్నమనేని విద్యాసాగర్ రావు.. ఎమ్మెల్యే దాము'ల హయాంలో ఓ వెలుగు వెలిగింది బీజేపీ. కానీ, ఇప్పుడు కోరుట్ల నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి.. మెట్ పల్లిలో 'లీడర్లు' ఎక్కువయ్యారు.. కార్యకర్తలు 'కనుమరుగయ్యారు'..ఇక కోరుట్లదైతే మరీ అధ్వాన్నం ఇక్కడ ఏ పార్టీకీ నాయకుడనే వాడే ఉండరు..అన్ని పార్టీల్లోనూ 'హార్డ్ కోర్' కార్యకర్తలే.! ముఖ్యంగా బిజెపి విషయానికొస్తే ఒకప్పుడు 'బిజెపి నాయకులంటే' ఓ గౌరవం.. మర్యాద.. సబ్జెక్ట్ నాలెడ్జ్..హిందూత్వం.. ఆధ్యాత్మికత.. ఆరెస్సెస్ భావజాలం.. పోరాట స్ఫూర్తి..చక్కని స్నేహశీలులుగా ఉండేవారు.! మరి ఇప్పుడు ఎలా తయారయ్యారంటే.. ఏదైనా మీటింగ్ ఉందంటే..పెద్దలను కలుసుకోవాలని..వారితో రిలేషన్ పెంచుకోవాలని.. జాతీయ స్థాయిలో మాకు 'గుర్తింపు' రావాలని 'హార్డ్ కోర్' కార్యకర్తలకున్నంత ఉత్సాహం..అభిమానం వారిపై ఆధి'పైత్యం' చెలాయించుకునే నాయ'కులం' అని చెప్పుకునే వారికి లేకుండా పోవడం దురదృష్టకరం.! మెట్ పల్లిలో కార్యకర్తలను తయారు చేసుకుందామన్న ఆలోచన వారికి లేనట్టే.. కోరుట్ల నాయ'కులం' వారికీ లేదని స్పష్టంగా తెలిసిపోతోంది. ఎందుకంటే..ఇక్కడ ప్రతీ ఇద్దరి నాయకులలో 'కో-ఆర్డినేషన్' కుదరడం లేదన్నది ఎంత వాస్తవమో 'ఏ-కార్యకర్తని' కదిపినా 'అగ్గిమీద గుగ్గిలమ'వుతూ.. బూతుపురాణమే చదువుతరు.! ఇక జిల్లా అధ్యక్షుడి పటుత్వమేపాటిదో.. 'మీడియా-పార్టీ'ల మధ్యనున్న సత్సంబంధాలే చెబుతాయి.. ఇదీ లెక్క! రానున్న 'సేవా కార్యశాల' ఎంత విజయవంతమవుతాయో.. పట్టుకోల్పోతున్న 'పార్టీ'యే సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడనుందని 'నిఖార్సైన బిజెపి నాయకులు' అభిప్రాయపడుతున్నారు.!!






# కథలాపూర్‌లో బీజేపీ సేవాపక్షం కార్యశాల



**నేటి సాక్షి, కథలాపూర్:** కథలాపూర్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షులు మల్యాల మారుతి అధ్యక్షతన సేవాపక్షం మండల కార్యశాల జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల సేవాపక్షం ఇంచార్జి లింగంపల్లి శంకర్ మాట్లాడుతూ బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి బూత్ స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఇందులో భాగంగా 19 గ్రామాల్లో రక్తదానం, స్వచ్ఛ భారత్, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

### విమోచన దినోత్సవం ఘనంగా..

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బూత్ స్థాయిలో బీజేపీ కార్యకర్తలంతా సమిష్టిగా పనిచేసి ఎక్కువ సంఖ్యలో ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలుచుకోవాలని శంకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల మారుతి, కొడిపెల్లి గోపాల్ రెడ్డి, గాంధారి శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, కథలాపూర్ మహేష్, గంగారాం, ప్రమోద్, శ్రీకర్, మహేష్, వినోద్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత 'గణపతి నిమజ్జనం'లో పోలీసుల పాత్ర ప్రశంసనీయం.!

- కోరుట్ల సీఐ, ఎస్ఐకి ఘన సన్మానం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా కోరుట్ల సీఐ బీ సురేష్ బాబు, ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం గౌడ్‌ను సీనియర్ జర్నలిస్ట్ బలిజ రాజారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బలిజ రాజారెడ్డి మాట్లాడుతూ.. కొన్ని రోజుల క్రితం జరిగిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు పట్టణంతోపాటు కోరుట్ల మండలం కోరుట్ల సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంలో పోలీస్ అధికారుల పాత్ర ప్రశంసనీయమన్నారు. అదేవిధంగా వినాయక నిమజ్జన మహోత్సవ కార్యక్రమాలు కూడా భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకునేందుకు అనేక సలహాలు సూచనలు ఇచ్చి ఎన్నడు లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన మహోత్సవం నిర్వహించుకునేలా చేశారన్నారు.రోజుకు కొన్ని విగ్రహాల చొప్పున మూడు రోజులపాటు జరిగిన నిమజ్జనం వేడుకల్లో నిద్ర ఆహారాలు లేకుండా విధులు నిర్వహించినందుకు ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. పోలీస్ అధికారులకు సహకరించిన గణేష్ ఉత్సవ కమిటీ మంటపాల నిర్వహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు బద్ది మురళి అంబేద్కర్ సంఘ నాయకులు గోరుమంతుల సత్తయ్య, బలిజ సంతోష్ కుమార్, సామల వేణుగోపాల్, కండ్లే మైఖేల్ తదితరులు ఉన్నారు.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 కరీంనగర్




# బీసీసీఐ అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ..?





భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) నూతన అధ్యక్షుడిగా ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీ బాధ్యతలు చేపట్టనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న రోజర్ బిన్నీ పదవి కాలం త్వరలో ముగియనుంది. దాంతో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను బీసీసీఐ చేపట్టింది. మరో రెండు వారాల్లో బీసీసీఐ సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలోనే ఎలాంటి ఎన్నిక లేకుండా ఏకగ్రీవంగా అధ్యక్షుడిని ఎన్నుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. ఇందుకోసం రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్స్ మద్దతు తెలిపేలా బీసీసీఐ చర్యలు చేపట్టింది. సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది. సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. బీసీసీఐ నయా అధ్యక్షుడి రేసులో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఉన్నారని కూడా ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ కార్యాలయం ఖండించింది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తి లేదని స్పష్టం చేసింది. అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కూడా ఉన్నట్లు అర్థమవుతోంది. సెప్టెంబర్ 28న బీసీసీఐ నిర్వహించే వార్షిక సర్వసభ్య సమావేశంలో పంజాబ్ క్రికెట్ అసోసియేషన్(పీసీఏ) తమ ప్రతినిధిగా హర్భజన్ సింగ్‌ను నామినేట్ చేయడం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. ప్రస్తుతం హర్భజన్ సింగ్ ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. 2022లో భజ్జీని ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభకు నామినేట్ చేసింది. ఒకవేళ హర్భజన్ సింగ్ బీసీసీఐ అధ్యక్షుడిగా ఎన్నికైతే.. సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ తర్వాత మరో వరల్డ్ కప్ విజేతకు ఈ అవకాశం వచ్చినట్లు అవుతుంది. హర్భజన్ సింగ్ టీమిండియా గెలిచిన 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్ గెలిచి జట్లలో సభ్యుడు. హర్భజన్ సింగ్‌తో పాటు బీసీసీఐ అధ్యక్షుడి రేసులో మాజీ క్రికెటర్, 63 ఏళ్ల కిరణ్ మోరె కూడా ఉన్నట్లు తెలుస్తోంది. వెస్ట్ జోన్‌కు చెందిన వారికి ఈ సారి అధ్యక్షుడిగా అవకాశం దక్కనున్నట్లు ప్రచారం జరుగుతుంది. కిరణ్ మోరె సౌరాష్ట్రకు చెందిన మాజీ క్రికెటర్. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఆయన సెలెక్షన్ కమిటీకి ఛైర్మన్‌గా వ్యవహరించాడు. 2019లో యూఏస్ క్రికెట్‌కు తాత్కలిక కోచ్‌గా, డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. అయితే బీసీసీఐ అధ్యక్షుడి రేసులో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. బోర్డు సభ్యులు కూడా సచిన్ టెండూల్కర్ పట్ల ఆసక్తి చూపుతున్నట్లు ప్రచారం జరిగింది. కానీ ఈ వార్తలను సచిన్ టెండూల్కర్ కార్యాలయం ఖండించింది. ఈ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదని పేర్కొంది. బీసీసీఐలో ఏ పదవి చేపట్టేందుకు సచిన్ టెండూల్కర్ ఆసక్తిగా లేరని స్పష్టం చేసింది. ఈ మేరకు సచిన్ టెండూల్కర్‌కు చెందిన ఎస్ఆర్‌టీ స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం ఓ ప్రకటనను విడుదల చేసింది.'బీసీసీఐ అధ్యక్ష పదవి రేసులో సచిన్ టెండూల్కర్ ఉన్నారని, నామినేట్ అయ్యారని జరుగుతున్న ప్రచారం మా దృష్టికి వచ్చింది. అయితే ఇందులో ఏ మాత్రం నిజం లేదు. బీసీసీఐలోని ఏ పదవిపై సచిన్ టెండూల్కర్‌కు ఆసక్తి లేదు. నిరాధారమైన ఊహాగానాలకు ప్రాధాన్యత ఇవ్వద్దని అందర్నీ కోరుతున్నాం.'అని ఆ ప్రకటనలో పేర్కొంది. సెప్టెంబర్ 28న బీసీసీఐ కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోనుంది. బీసీసీఐ ప్రెసిడెంట్‌తో పాటు వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీ, జాయింట్ సెక్రటరీ పదవులను భర్తీ చేయనుంది. సౌరవ్ గంగూలీ అనంతరం 2022లో బీసీసీఐ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రోజర్ బిన్నీ మూడేళ్ల పదవికాలం త్వరలో ముగియనుంది. ప్రస్తుతం బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్‌గా రాజీవ్ శుక్లా ఉన్నారు. భారత క్రికెట్ ముఖచిత్రంగా ఎదిగిన సచిన్ టెండూల్కర్.. వరల్డ్ బెస్ట్ బ్యాటర్‌గా గుర్తింపు పొందారు. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లో సచిన్ 200 టెస్ట్‌లు ఆడి 15921 పరుగులు చేశాడు. టెస్ట్‌ల్లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. 463 వన్డేల్లో 18426 పరుగులు చేసిన సచిన్.. ఒకే ఒక్క టీ20లో 10 పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించిన ఏకైక బ్యాటర్‌గా కూడా రికార్డ్ అందుకున్నాడు. -19 మధ్య బీసీసీఐ క్రికెట్ అడ్వైజరీ కమిటీ సభ్యుడిగా సచిన్ సేవలందించాడు.




## నేడు ఇండియా, పాకిస్తాన్ మధ్య

# హై-వోల్టేజ్ మ్యాచ్

### 2025 ఆసియా కప్‌లో జరగనున్న కీలక పోరు

### ఉత్కంఠగా ఎదురుచూస్తున్న క్రికెట్ అభిమానులు



2025 ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోంది. ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ సెప్టెంబర్ 14న దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరగనుంది. ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు, ఇది భావోద్వేగాలు, ప్రతిష్టకు సంబంధించిన యుద్ధం. ప్రపంచం మొత్తం ఈ గొప్ప మ్యాచ్‌పై దృష్టి పెట్టింది. అయితే, దుబాయ్ వాతావరణం ఈ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంటుందా అనే చర్చ ఇప్పుడు జరుగుతోంది. దుబాయ్ ఎడారి ప్రాంతం కాబట్టి, సహజమైన తుఫానులు వచ్చే అవకాశం లేదు. అయితే, సెప్టెంబర్ 14న భారత్-పాకిస్తాన్ మధ్య జరగనున్న మ్యాచ్ మాత్రం ఎడారి తుఫాను లాంటి ఉత్కంఠను రేపనుంది. ఈ మ్యాచ్ దుబాయ్ అంతర్జాతీయ స్టేడియంలో జరగనుంది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మ్యాచ్ రోజు దుబాయ్‌లో వాతావరణం వేడిగా, పూర్తిగా స్పష్టంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. మ్యాచ్ రోజు దుబాయ్‌లో ఉష్ణోగ్రత సుమారు 38 నుండి 40 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చని అంచనా. ఇది ఆటగాళ్లకు ఒక పెద్ద సవాలును విసరవచ్చు. పగటిపూట చాలా వేడిగా ఉంటుంది.. అయితే సాయంత్రం అయ్యేసరికి ఉష్ణోగ్రత తగ్గుతుంది. సాయంత్రం ఉష్ణోగ్రత 32 డిగ్రీల సెల్సియస్ వరకు పెరగవచ్చు, ఇది ఆటగాళ్లకు కొద్దిగా ఉపశమనం కలిగిస్తుంది. అయితే, టెంపరేచర్ చాలా ఎక్కువగా ఉండటం వల్ల ఆటగాళ్లు తీవ్రమైన అలసట, చెమటతో ఇబ్బంది పడవచ్చు. ఈ పరిస్థితుల్లో శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మ్యాచ్ సమయంలో వర్షం పడే అవకాశం దాదాపుగా లేదు. వర్షం పడే అవకాశం కేవలం 4% మాత్రమే ఉంది. ఆకాశం పూర్తిగా స్పష్టంగా ఉంటుంది. మ్యాచ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తవుతుందని ఆశిస్తున్నారు. రెండు జట్ల మధ్య ఉత్కంఠభరితమైన మ్యాచ్‌ను చూడాలనుకునే అభిమానులకు ఇది పెద్ద ఊరట. మొత్తం మీద దుబాయ్‌లో వాతావరణం ఈ గొప్ప క్రికెట్ మ్యాచ్‌కు అనుకూలంగా ఉంటుంది. దీనివల్ల అభిమానులు ఒక అద్భుతమైన ఆటను చూడగలరు. భారత కాలమానం ప్రకారం.. భారత్-పాకిస్తాన్ మధ్య మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్‌ను భారతదేశంలో సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో టీవీలో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. అలాగే, సోనీ లివ్ యాప్, వెబ్‌సైట్‌లో లైవ్ స్ట్రీమింగ్‌ను చూడవచ్చు.




# ఇంగ్లాండ్ ప్రపంచ రికార్డ్ విజయం

## టీ20ఐలో అత్యధిక స్కోరు.. జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో విజయం



సౌతాఫ్రికాతో జరుగుతున్న టీ20 సిరీస్?లో ఇంగ్లాండ్ క్రికెట్ జట్టు ప్రపంచ రికార్డ్ సృష్టించింది. సిరీస్?లో భాగంగా రీసెంట్?గా జరిగిన రెండో టీ20లో సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ చిత్తుగా ఓడించింది. ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 141 భారీ ఇన్నింగ్స్‌తో చెలరేగడంతో ఆ జట్టు తొలుత 300ం స్కోర్ సాధించింది. అనంతరం అద్భుత బౌలింగ్?తో ప్రత్యర్థిని 158 పరుగులకే కట్టడి చేసిన ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. దీంతో పలు ప్రపంచ రికార్డులు నమోదు అయ్యాయి. మాంచెస్టర్ వేదికగా శుక్రవారం రెండో టీ20 జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. ఓపెనర్లు ఫిల్ సాల్ట్- జాస్ బట్లర్ ఈ మ్యాచ్‌లో ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీళ్ల దెబ్బకు సౌతాఫ్రికా బౌలింగ్ విభాగం కుదేలైంది. తొలి వికెట్‌కు కేవలం 7.1 ఓవర్లలోనే 126 పరుగులు జోడించారు. బట్లర్ 30 బంతుల్లోనే 83 పరుగులతో రఫ్ఫాడించాడు. అతడు 276.67 స్ట్రైక్ రేట్‌తో ఆడడం విశేషం. ఓపెనర్లిద్దరు ఓ రేంజ్?లో ప్రత్యర్థి బౌలర్లను ఉతికి ఆరేశారు. అయితే 7.1 ఓవర్ వద్ద ఫార్చ్యూన్ బౌలింగ్‌లో బట్లర్ ఔటయ్యాడు. ఆ తర్వాత సాల్ట్ చెలరేగిపోయాడు. 60 బంతుల్లోనే సాల్ట్ 141పరుగులులి భారీ శతకం సాధించి ఔరా అనిపించాడు. ఇందులో 15 ఫోర్లు, 8 సిక్స్‌లు ఉండడం విశేషం. ఈ ఇద్దరితోపాటు జాకబ్ బెతేల్ (26 పరుగులు), హ్యారీ బ్రూక్ (41లి పరుగులు) చేశారు. దీంతో ఇంగ్లాండ్ టీ20 చరిత్రలో తొలిసారి 300 పరుగుల మార్క్ అందుకుంది. ఈ క్రమంలోనే ఇంటర్నేషనల్ టీ20లో 300ం స్కోర్ నమోదు చేసిన మూడో జట్టుగా ఇంగ్లాండ్ నిలిచింది. ఇంతకుముందు జింబాబ్వే (344/4 పరుగులు vs గాంబియా), నేపాల్ (314/3 vs మంగోలియా) ఈ ఫీట్ అందుకున్నాయి. అయియి ఐసీసీ ఫుల్ మెంబర్ టీమ్ (అంటే టెస్టు ఆడే దేశాలు)పై బాదిన అరుదైన ఇంగ్లాండ్ సాధించింది. కాగా, అంతర్జాతీయ టీ20ల్లో ఫుల్ మెంబర్ టీమ్‌పై అత్యధిక స్కోర్ చేసిన భారత్ రికార్డును ఇంగ్లాండ్ తాజా మ్యాచ్?తో బ్రేక్ చేసింది. ఇదివరకు ఈ లిస్ట్?లో భారత్ ఉండేది. గతేడాది బంగ్లాదేశ్‌పై టీమ్‌ఇండియా 297 పరుగులు చేసింది. ఇప్పుడు ఇంగ్లాండ్ 304 రన్స్‌తో భారత్ రికార్డ్ బద్దలుకొట్టింది. ఈ మ్యాచ్‌లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది సాల్ట్ బ్యాటింగ్ గురించే. అతడు తొలి ఓవర్ నుంచే రెచ్చిపోయాడు. ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును జెట్ స్పీడ్?తో పరిగెత్తించాడు. అతడి దెబ్బకు కగిసో రబాడ (70 పరుగులు), విలియమ్స్ (62 పరుగులు), మార్కో జాన్సన్ (60 పరుగులు) లాంటి స్టార్ బౌలర్లకు సైతం భారీ స్థాయిలో పరుగులు ఇచ్చుకున్నారు. ఈ క్రమంలోనే ఇంగ్లాండ్ తరఫున వేగవంతమైన టీ20 సెంచరీ (39 బంతుల్లో) చేసిన రికార్డ్ కొట్టాడు. అలాగే ఆ జట్టు నుంచి టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ సాధించిన బ్యాటర్‌గానూ నిలిచాడు. కాగా, సాల్ట్ 2025 ఐపీఎల్‌లోనూ ఆర్సీబీ తరుపున అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఆ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సౌతాఫ్రికాను ఇంగ్లాండ్ 16.1 ఓవర్లలోనే 158 రన్స్?కు ఆలౌట్ చేసింది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ జట్టు 146 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. టీ20 చరిత్రలోనే ఇంత భారీ తేడాతో నెగ్గిన జట్టుగా ఇంగ్లాండ్ వరల్డ్ రికార్డ్ కొట్టింది. జాంబియా బౌలర్లు చాలా నిస్సహాయంగా కనిపించారు. వీరంతా జింబాబ్వే బ్యాటర్స్ ముందు వికెట్ల కోసం వేడుకుంటూ కనిపించారు. జింబాబ్వే తరఫున, కెప్టెన్ సికందర్ రజా కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. సికందర్ రజా 309.30 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 ఫోర్లు, 15 సిక్సర్లు బాదాడు. దీంతో పాటు, తదివానాషే మరుమాని 19 బంతుల్లో 62 పరుగులు చేశాడు. తదివానాషే మరుమాని 326.31 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. అదే సమయంలో, క్లైవ్ మదండే 17 బంతుల్లో 53 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. క్లైవ్ మదండే 311.76 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసి 3 ఫోర్లు, 5 సిక్సర్లు బాదాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో జాంబియా జట్టు 14.4 ఓవర్లలో కేవలం 54 పరుగులకే కుప్పకూలింది. ఆ విధంగా, జింబాబ్వే 290 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది. జింబాబ్వే తరఫున బ్రాండన్ మావుటా, రిచర్డ్ న్గారవా తలో 3 వికెట్లు పడగొట్టారు. వెస్లీ మాధేవెరె 2 వికెట్లు, ర్యాన్ బర్ల్ 1 వికెట్ తీశారు. జింబాబ్వే తరఫున కేవలం 43 బంతుల్లో 133 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సికందర్ రజా 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు.



# ఫైనల్ చేరిన జైస్మిన్, నుపుర్

వరల్డ్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జైస్మీన్ లాంబోరియా, నుపుర్ షెరాన్ దుమ్మురేపారు. అద్వితీయమైన ప్రదర్శనతో ఫైనల్ దూసుకెళ్లి బంగారు పతకానికి అడుగు దూరంలో నిలిచారు. శుక్రవారం జరిగిన మహిళల 57 కేజీల సెమీఫైనల్లో జైస్మీన్ 5-0తో ఒమైలిన్ అల్కాలా(వెనిజువెలా)ను ఓడించింది. ఫైనల్లో ఆమె పారిస్ ఒలింపిక్స్ సిల్వర్ మెడలిస్ట్ జులియా(పోలెండ్)తో తలపడనుంది. 80 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్లో నుపుర్ షెరాన్ 5-0తో డుజ్గస్ సెమ(తుర్కియే)ను చిత్తు చేసింది. మ్యాచ్ ఆరంభం నుంచి వ్యూహాత్మకంగా ఆడిన నుపుర్ ప్రత్యర్థిపై క్రమం తప్పకుండా పంచ్‌లు విసిరి.. ఆధిపత్యం చెలాయించింది. మరోవైపు మీనాక్షి హుడా స్ఫూర్తిదాయక ప్రదర్శనతో సెమీఫైనల్ చేరి పతకాన్ని ఖాయం చేసింది. 48 కేజీల క్వార్టర్ ఫైనల్లో అండర్ 19 ప్రపంచ ఛాంపియన్ అలిస్ పామ్‌ఫెరి(ఇంగ్లండ్)ను మీనాక్షి చిత్తు చేసింది. ఈ బౌట్లో తన ఎత్తును అడ్వాంటేజ్‌గా మార్చుకుంది. బ్యాక్‌ఫుట్‌పై ఉంటూ ప్రత్యర్థిపై దాడి చేసింది. బలమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థి పంచ్‌లను కాచుకుని విజయాన్ని సొంతం చేసుకుంది. ఫైనల్లో స్థానం కోసం అల్టాంట్(మంగోలియా)తో భారత బాక్సర్ అమీతుమీ తేల్చుకోనుంది. మరోవైపు పురుషుల్లో జాదుమణి సింగ్ పోరాటం క్వార్టర్స్‌లోని ముగిసింది. 50 కేజీల క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ ఛాంపియన్ సాన్ జార్(కజకిస్తాన్) చేతిలో జాదుమణి ఓటమిపాలయ్యాడు. దాంతో పురుషుల్లో భారత్ పోరాటం ముగిసింది. 2013 తర్వాత పురుషుల విభాగంలో భారత్ ఒక్క పతకం కూడా సాధించకపోవడం ఇదే తొలిసారి.




# మిరాయ్ తొలిరోజు 27 కోట్లు వసూలు

## చిత్ర విజయంతో...హీరో తేజ సజ్జా ఆనందం



యంగ్ హీరో తేజ సజ్జా , మంచు మనోజ్ కీలక పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'మిరాయ్'. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా వాటిని అందుకోవడంలో విజయం సాధించింది. తాజాగా నిర్మాణసంస్థ అధికారికంగా దీని వసూళ్లను వెల్లడించింది.తొలిరోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 27.20 కోట్లు- వసూలుచేసినట్లు- తెలిపింది. దీనిపై హీరో తేజ సజ్జా స్పందిస్తూ.. 'మీ ప్రేమకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇదే చరిత్ర, ఇదే భవిష్యత్తు, ఇదే మిరాయ్' అని ఆనందం వ్యక్తంచేశారు. దేశవ్యాప్తంగానే కాకుండా ఓవర్సీస్‌లోనూ 'మిరాయ్'కు మంచి స్పందన లభిస్తోంది. మొదటిరోజు విదేశాల్లో రూ. 7లక్షల డాలర్లు వసూలుచేసినట్లు- నిర్మాణ సంస్థ పేర్కొంది. దీని వీఎఫ్‌ఎక్స్ వర్క్‌పై నెట్టింట ప్రశంసలు వస్తున్నాయి. ప్రముఖులు కూడా దీనిపై పోస్ట్ పెడుతున్నారు. దీనిపై నిర్మాత విశ్వప్రసాద్ ఆనందం వ్యక్తంచేశారు. ఎంతో అద్భుతంగా దీన్ని తీర్చిదిద్దారని.. ఫ్రేమ్ టూ ఫ్రేమ్ చెక్ చేసినా బ్లర్ లేకుండా స్పష్టంగా కనిపిస్తున్నాయని సోషల్ మీడియా వేదికగా వీఎఫ్‌ఎక్స్ టీమ్‌ను ప్రశంసించారు. 'హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ ఆ చిత్రం తర్వాత ఎన్ని ఆఫర్లు వచ్చినప్పటికీ 'మిరాయ్' కోసం వాటన్నిటినీ వదులుకున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ఈ హీరో సూపర్ యోధాగా కనిపించి మెప్పిస్తున్నారు. మహావీర్ లామా పాత్రలో మంచు మనోజ్ కూడా ఆకట్టుకుంటున్నారు. ఒక మామూలు కుర్రాడు తన ధర్మాన్ని తెలుసుకొని, ఒక పెద్ద ఆపదని ఆపడానికి ఎంత దూరం వెళ్తాడు? తన తల్లి ఆశయం కోసం ఏం చేశాడు? ఇతిహాసాల్లో ఉన్న సమాధానం కోసం అతడు చేసే ప్రయాణం ఏంటి అనే కథాంశంతో మిరాయ్ రూపొందింది.

# చెమటలు పట్టిస్తున్న నభా నటేష్!



తన అందాలతో అభిమానులను సైతం ఉక్కిరిబిక్కిరి చేస్తోంది ప్రముఖ బ్యూటీ నభా నటేష్. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్ గా ఉంటూ ప్రేక్షకులను ఆకట్టుకునే ఈమె.. తాజాగా చీరకట్టులో సరికొత్త అందాలతో అందరినీ మెస్మరైజ్ చేసింది. ముఖ్యంగా నభా నటేష్ ను ఈ ఫోజ్ లో చూసేసరికి కుర్రాళ్ళు సైతం తట్టుకోలేకపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. నేవీ బ్లూ కలర్ చీర కట్టుకొని అందాలతో మెస్మరైజ్ చేసింది. బ్లూ కలర్ చీర కట్టుకొని అందుకు తగ్గట్టుగా జువెలరీ ధరించిన ఈమె.. మెడను బోసిగానే ఉంచేసింది. జుట్టును వదిలేసి నీటిలో కదులుతూ ఫోటోలకు ఫోజులిచ్చింది. నభా నటేష్ తాజాగా తడి అందాలతో షేర్ చేసిన ఈ ఫోటోలలో ఆమె నడుము, ఎద అందాలు హైలెట్ గా నిలిచాయి. మొత్తానికి అయితే ఈమె షేర్ చేసిన ఈ తడి అందాల ఫోటోలు ప్రతి ఒక్కర్ని ఆకట్టుకుంటున్నాయని చెప్పవచ్చు.



# హోమ్‌బౌండ్ హీరో మంచి నటుడు

## హీరోయిన్ జాన్వీ కపూర్ కితాబు

జాన్వీకపూర్, ఇషాన్ ఖట్టర్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'హోమ్‌బౌండ్' విడుదలకు ముందే ఎన్నో ఘనతలు సొంతం చేసుకుందీ చిత్రం. తాజాగా దీని గురించి జాన్వీకపూర్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ఇషాన్ ఖట్టర్‌పై ప్రశంసలు కురిపించారు. ఇది గొప్ప కథ. అందుకే ఈ చిత్రం నా కెరీర్‌కు ఉపయోగ పడుతుందా.. లేదా అని ఆలోచించకుండానే అంగీకరించాను. 'హోమ్‌బౌండ్' చిత్రీకరిస్తున్నప్పుడు ప్రతి సన్నివేశంపైనా ప్రత్యేక దృష్టి పెట్టారు. దీన్ని కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించినప్పుడు వచ్చిన ఆదరణ చూశాక ఆశ్చర్యపోయాం. ఇది ప్రేక్షకులపై ఎంత ప్రభావం చూపిందో మాకు అర్థమైంది. అన్నిటికంటే ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సినిమా చేసినందుకు ప్రేక్షకులు నన్ను ట్రోల్ చేస్తారేమో అనే భావన నాకెప్పుడూ రాలేదని జాన్వీకపూర్ అన్నారు. ఇక కేన్స్‌లో ఈ చిత్రానికి లభించిన స్పందన గురించి జాన్వీ మాట్లాడుతూ చిత్రబృందంలోని ప్రతిఒక్కరూ అంతర్జాతీయ గుర్తింపునకు అర్హులని అన్నారు. ఇందులో ప్రధానపాత్రలో నటించిన ఇషాన్ దేశంలోని ప్రతిభావంతులైన నటులలో ఒకడు. కానీ, అతడికి భారతీయ సినిమాలో ఇప్పటి వరకూ సరైన గుర్తింపు రాలేదు. కేన్స్ వేదికపై ఇషాన్‌ను చూడడం, ప్రపంచం అతడి నటనను ప్రశంసించడం చూసి నేనెంతో ఆనందించా. కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు లభిస్తుందని అర్థమైందని చెప్పారు. ఇద్దరు స్నేహితుల మధ్య అనుబంధం నేపథ్యంలో రూపొందిన చిత్రం 'హోమ్‌బౌండ్'. ప్రముఖ దర్శకుడు నీరజ్ ఘైవాన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, ఇషాన్ ఖట్టర్, విశాల్ జెత్వా కీలక పాత్రలు పోషించారు. కేన్స్‌లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ సినిమా ఇటీ-వల 'ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్‌బోర్న్'(ఐఎఫ్‌ఎఫ్‌ఎం)లో ఉత్తమ చిత్రంతో పాటు ఉత్తమ దర్శకుడిగా నీరజ్ ఘైవాన్ పురస్కారాన్ని సొంతం చేసుకున్నారు.

# రెండోపెళ్లికి సిద్ధంగా ఉన్న నటి ఎస్తేర్



ఇప్పటి వరకు ఒకే పెళ్లితో జీవితం గడిపేయాల్సిన సమాజపు ఆలోచన మారిపోయింది. విడాకులు తీసుకున్న, జీవిత భాగస్వామి లేకపోయినా, కొత్త జీవితం కోసం మరోసారి పెళ్లి చేసుకోవడమే ఇప్పుడు సాధారణంగా మారింది. సామాన్యులే కాదు, సినీ ప్రపంచంలోనూ ఈ ట్రెండ్ స్పష్టంగా కనిపిస్తోంది. సింగర్ సునీత నుంచి అక్కినేని నాగచైతన్య వరకు చాలామంది రెండో పెళ్లి చేసుకున్న ఉదాహరణలు ఉన్నాయి. అలాంటిది తాజాగా ఈ జాబితాలో చేరబోతున్నారంటూ వార్తల్లో నిలుస్తున్నారు హీరోయిన్ ఎస్తేర్ నొరోన్హా. కర్ణాటకలోని ఉడిపి కి చెందిన ఎస్తేర్, ముంబైలో చదువుకున్నారు. బాలనటిగా కొంకణి సినిమాల్లో నటించి, ఆ తర్వాత 2012లో బారొమాస్ అనే హిందీ సినిమా ద్వారా హీరోయిన్‌గా అడుగుపెట్టారు. తెలుగులో పూరి జగన్నాథ్ సోదరుడు సాయిరామ్ శంకర్ హీరోగా నటించిన వేయి అబద్ధాలు సినిమాతో ఎంట్రీ- ఇచ్చి, భీమవరం బుల్లోడు, గరం, జయ జానకి నాయక, ఐరావతం, 69 సంస్కార్ కాలనీ, చెంగురే బంగారు రాజా, డెవిల్, -టెనెంట్, థలా వంటి సినిమాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు సంపాదించుకుంది. సినిమాల విషయం పక్కన పెడితే.. వ్యక్తిగత జీవిత విషయంలో మాత్రం తరచూ వార్తల్లో నిలిచింది. కారణం సింగర్ నోయెల్.. అతని ప్రేమించి పెళ్లి చేసుకున్న ఆమె, ఏడాదిలోనే మనస్పర్థలతో విడాకులు తీసుకున్నారు. అయితే ఈ మధ్యకాలంలో ఎస్తేర్ రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ గాసిప్స్ వినిపించాయి. తాజాగా వాటిని నిజం చేస్తూనే ఓ బిగ్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేలా సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. జీవితంలో మరో అందమైన సంవత్సరం.. అవకాశాలు, అద్భుతాలను ఇచ్చినందుకు దేవుడికి కృతజ్ఞతలు. పుట్టినరోజు సందర్భంగా మీ ప్రేమ, ఆశీర్వాదాలకు ధన్యవాదాలు. త్వరలోనే మీతో ఓ స్పెషల్ అనౌన్స్‌మెంట్ పంచుకుంటాను. వేచి ఉండండి' అని రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌తో ఎస్తేర్ నిజంగానే రెండో పెళ్లి చేసుకోబోతుందా అనే వార్తలు హాట్ టాపిక్‌గా మారాయి.


Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

# కోరుట్ల సీఐకి 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' సన్మానం



**నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల సీఐ సురేష్ బాబుకు శనివారం 'ఫ్రెండ్లీ ప్రెస్ క్లబ్' కార్యవర్గం శాలువా కప్పి సత్కరించింది. కోరుట్ల సీఐ కార్యాలయంలో ఆయనకు 'ప్రెస్ క్లబ్' కార్యవర్గం అంతా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసింది. ఆయన ఆయురారోగ్యాలతో హ్యాపీగా ఉండాలని ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిలువేరి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి కత్తిరాజ్ శంకర్, గౌరవాధ్యక్షుడు ఉదయ్, గౌరవ సలహాదారు రాధారపు నర్సయ్య, ఉపాధ్యక్షులు గిన్నెల శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు వనతడుపుల సంజీవ్, మహ్మద్ జాకీర్ హుస్సేన్ తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఆతిథ్యానికి రాయలకోటలో అద్భుతమైన ఏర్పాట్లు చేయండి

- చంద్రగిరి రాయల కోటలో ఏర్పాటును పరిశీలన.
- అతిధుల ఆతిథ్యానికి రాయలకోటలో అద్భుతమైన ఏర్పాట్లు చేయండి= ఎమ్మెల్యే పులివర్తి నాని



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి జాతీయ మహిళా సాధికారత సదస్సుకు విచ్చేయుచున్న ప్రముఖ అతిధులకు ఆతిథ్యం ఏర్పాటులను అద్భుతంగా చేపట్టాలని అధికారులను స్థానిక శాసనసభ్యులు పులివర్తి వెంకటమణి ప్రసాద్( నాని) ఆదేశించారు. శనివారం ఉదయం చంద్రగిరి రాయలకోటలో ప్రముఖ అతిధుల ఆతిథ్యానికి చేస్తున్న ఏర్పాటును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 15వ తారీఖులలో తిరుపతిలోని ఓ ప్రముఖ హోటల్లో జాతీయ మహిళా సాధికారత సదస్సు నిర్వహించ బడుతుందని తెలిపారు. ఈ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి శాసనసభ, పార్లమెంటు స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లు, గవర్నర్లు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మహిళ ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరయ్యే ప్రముఖ అతిధులు, ప్రతినిధులకు ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చంద్రగిరి రాయలకోటలో అతిధులకు ఆతిథ్యం ఇవ్వనున్నట్లు గతంలో ప్రకటించారు . ఆ మేరకు 15వ తారీకు సాయంత్రం చంద్రగిరి రాయల కోటలో నిర్వహిస్తున్న పార్లమెంట్, శాసనసభ మహిళా సాధికారత పై సాంస్కృతిక కార్యక్రమాలు, చారిత్రాత్మకమైన రాయల కోట సందర్శన, ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచిక రమైన పసందైన విందు భోజనాలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. చంద్రగిరి రాయలకోట సందర్శనకు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 400 మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు సమాచారం. అతిథులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్, గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పంచాయతీరాజ్ అధికారులు కోట పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత పచ్చదనాన్ని ఏర్పాటు చేసి శానిటేషన్ చర్యలు తీసుకోవాలన్నారు. అతిథులకు రాయలకోటలో చారిత్రక ఘట్టాలు ఉట్టిపడేలా మ్యూజిక్ లైటింగ్ అండ్ సౌండ్స్ షోను ప్రదర్శించే సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ గౌస్ బాషా, శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వి రమేష్ రెడ్డి, సక్కూరి ధనుంజయ రెడ్డి వినోద్ రెడ్డి, కన్నయ్య నాయుడు, తహశీల్దార్ శివరాం సుబ్బయ్య, ఎంపీడీవో వెంకటరత్నం నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ముస్లింలకు మంత్రివర్గంలో చోటు ఇవ్వని కాంగ్రెస్ పార్టీ



## మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లి లోని బీ ఆర్ ఎస్ భవన్ (బీ ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం) లో శనివారం నిర్వహించిన వికారాబాద్ మండలంలోని అన్ని గ్రామాల బీ ఆర్ ఎస్ పార్టీఎస్ టీ, మైనార్టీ విభాగం అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతీ పేద ఎస్ టీ,ముస్లింలకు అందాల్సిన అన్ని సంక్షేమ పథకాలని అందించి, వారి అభ్యున్నతికి కృషి చేసింది బీ ఆర్ ఎస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. స్వాతంత్రానంతరం తండాలను గ్రామపంచాయతీలుగా మార్చుతామని చెప్పి అన్ని ప్రభుత్వాలు మోసం చేసాయి కానీ రాష్ట్రం ఏర్పడ్డాక తండాలను గ్రామ పంచాయతీలను మార్చిన ఘనత సీఎం కేసీఆర్ గారిదే, కెసిఆర్ తండాలపై ప్రత్యేక దృష్టి పెట్టి తండాలను గూడాలను గ్రామ పంచాయతీలుగా చేసి గిరిజనుల చిరకాలవాంఛ ప్రకారం పంచాయతీ హెూదా కల్పించారన్నారు. విద్యలో, ఉద్యోగాలలో గిరిజనులు వెనుకబాటులో ఉండరాదని గిరిజన బిడ్డలకు ఎస్టి రిజర్వేషన్ పెంచి గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపారన్నారు. రాష్ట్ర ప్రజలను గౌరవించేది బీ ఆర్ ఎస్ పార్టీ మాత్రమేనని, కెసిఆర్ అధికారంలోకి వస్తేనే ప్రజలకు అన్ని రకాలుగా న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో జరిగిన సంక్షేమం అభివృద్ధిని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు పడుతున్న ఇబ్బంధులను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచేలా ప్రతి నాయకుడు బాధ్యత తీసుకోవాలని సూచించారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీ ఆర్ ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరు ఒక సైనికుడిలా పని చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షులు పడిగళ్ళ అశోక్ జనరల్ సెక్రెటరీ,శివకుమార్, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులు గయాజ్, మండల మైనారిటీ విభాగం జనరల్ సెక్రెటరీ చాంద్ పాషా మండల మైనారిటీ విభాగం ఉపాధ్యక్షులు హైమద్ పాషా, వికారాబాద్ పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, మండల ఎస్ సి సెల్ విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, మండల ఎస్ టీ సెల్ విభాగం అధ్యక్షులు మహిపాల్ నాయక్, సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్ నాయకులు,శ్రీనివాస్, రామ్, నాగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మహిళా సాధికారిత కు ఏర్పాట్లు పూర్తి

## కమిషనర్ ఎన్.మౌర్య




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతిలో 14,15 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సు కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుచానూరు మార్గంలోని రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సదస్సుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేశామని తెలిపారు. పార్లమెంటరీ , లెజిస్లేటివ్ కమిటీ సభ్యులకు అన్ని వసతి ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతి ఒక్క ప్రతినిధికి ప్రత్యేకంగా లైజెన్ ఆఫీసర్ ఏర్పాటు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తారని అన్నారు. చంద్రగిరి కోటలో కూడా అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డి.ఈ.లు, తదితరులు ఉన్నారు.

# ఖో- ఖో మొదటి స్థానంలో కోరుట్ల విద్యార్థినిలు




**నేటి సాక్షి,కోరుట్ల టౌన్(గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (కాలేజీ గ్రౌండ్) విద్యార్థినిలు ఇటీవల జరిగినటువంటి మండల స్థాయి స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో బాలికల ఖో- ఖో అండర్ 14, అండర్ 17 విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి సత్తా చాటారు. ఎంఈఓ గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య, విద్యార్థులను మరియు వారికి అత్యుత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి గారిని అభినందించారు.

# యూరియా కోసం రైతుల ఇక్కట్లు తప్పడం లేదు



**నేటి సాక్షి గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్ ):** గన్నేరువరం మండల కేంద్రంలో శనివారం నాడు గ్రోమోర్ సెంటర్ ద్వారా పంపిణీ చేయడం జరిగింది ఒక లారీ లోడు వచ్చిందని రైతులు క్యూ లైన్లు కట్టారు గో మోర్ సెంటర్లో పోలీసుల సహాయంతో అమ్మినారు ఉదయం నుండి రైతులు క్యూలైన్లు కట్టినారు బస్తాలు అయిపోయినంక నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయినారు

# రాజారెడ్డి మృతికి హర్షిత్‌రెడ్డి నివాళులు



**నేటి సాక్షి తిరుపతి(బాదూరు బాల) :** పాకాల మండలం లింగనపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాజారెడ్డి ఆకలమృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి శనివారం మృతుని పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు నరేష్ రెడ్డి, హరిప్రసాద్ రెడ్డి, కపిలేశ్వర్ రెడ్డి,శ్రీ రాములు రెడ్డి, ఎంపీపీ లోకనాథం, రహీమ్ బాయ్, వినాయక, గణపతి రెడ్డి, బాబు రెడ్డి, జయ ప్రకాష్ రెడ్డి,యస్వంత్ రెడ్డి సునీల్, రమేష్,భక్తి భూపాల్ చౌదరి, శీను నాయుడు వరద రెడ్డి, రూకేష్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# జమియతుల్ ఉలేమా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఘియాస్ మొహియుద్దీన్ ఎన్నిక




**నేటి సాక్షి, కరీంనగర్:** జమీయతుల్ ఉలేమా ఏ హింద్ మౌలాన మహమూద్ మదని గ్రూప్ కు సంబంధించిన కరీంనగర్ జిల్లా ఎన్నికలు శనివారం నగరంలోని మస్జిదే దస్తగీర్ లో నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా నగరానికి చెందిన ప్రముఖ ఇస్లామియ ధార్మిక పండితుడు, రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ కరస్పాండెంట్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు గా ముఫ్తి యునూస్ ఖాస్మి, కార్యదర్శిగా ముఫ్తి సాధిఖ్ హుస్సేన్, కోశాధికారిగా హాఫిజ్ సయ్యద్ రిజ్వాన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హుజురాబాద్ అధ్యక్షుడు గా హాఫిజ్ ఇమ్రాన్ బేగ్, జమ్మికుంట అధ్యక్షుడు గా మౌలానా నజీర్ ఖురేషి లను ఎన్నుకున్నారు. ముఫ్తి ఘియస్ మొహియుద్దీన్ ఎన్నిక పట్ల హాఫిజ్ అహ్మద్ హిఫ్జి, కలీమ్ షరీఫ్, ముకరం, తౌహీద్, రాఫె, ఇందుర్తి మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ముఫ్తి ఇంతియాజ్ అసాధి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...

10

ఆదివారం
14 సెప్టెంబర్ 2025


# దివ్యాంగుడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

- కెఎల్ఆర్ ను కలిసిన దాసర్లపల్లి కాంగ్రెస్ నేతలు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికీ సంక్షేమం: కిచ్చెన్న



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం లో కేఎల్ఆర్ మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు... గ్రామాల్లోని ఇందిరమ్మ కమిటీలే ఫైనల్ చేస్తాయని మరోసారి స్పష్టం చేశారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు సరిత మల్లేష్ యాదవ్ కు తొలివిడతలో ఇల్లు మంజూరు చేయాలని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో కిచ్చెన్నను కలిసి మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగంధర్ సహా పలువురు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందిన లక్ష్మారెడ్డి... దివ్యాంగుడు మల్లేష్ యాదవ్ దగ్గరకు వచ్చి ఇల్లు మంజూరు చేసేలా అధికార యంత్రాంగానికి, ప్రభుత్వ ప్రతినిధులను కోరారు. అర్హత కలిగిన మల్లేష్ ఆర్థిక, స్థితిగతులను విచారించి రంగారెడ్డి జిల్లా హౌసింగ్ డిపార్ట్ మెంట్ అధికారులు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేశారు. దీంతో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, సరితమల్లేష్ కుటుంబసభ్యులు కేఎల్ఆర్ కు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళు ,, రేషన్ కార్డులు, పింఛన్లు, సన్నబియ్యం, ఉచిత బస్సు ప్రయాణం సహా ప్రభుత్వ సంక్షేమపథకాలు నిరంతర ప్రక్రియగా అందిస్తామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

# రాజునాలబండ శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి

**చిత్తూరు జిల్లా పుంగనూరు శక్తి ప్రమాణమైన రాజునాలబండ శ్రీ ఆంజనేయ స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి**



**నేటి సాక్షి చౌడేపల్లి సెప్టెంబర్ 13 :** నియోజకవర్గం చౌడేపల్లి మండలం సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం సత్య ప్రమాణాలు జోరుగా కొనసాగించారు ఉదయాన్నే టీటీడీ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాని అర్చకుడు కృష్ణమూర్తి చే ప్రసన్నా ఆంజనేయ స్వామి మరియు లక్ష్మి నరసింహ స్వామికి విశేష పూజలు నిర్వహించారు తరువాత చిత్తూరు మరియు బంగారుపాలెం బి.కొత్తకోట నిమ్మలపల్లి మండలం బండ్లపై మొదలగు గ్రామాల నుంచి ప్రమాణాలకు హాజరు అయినారు కొందరు ప్రమాణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు గత వారంలో ప్రమాణలు వచ్చిన వారికి ప్రమాణాలు చేయక మునుపే 50000 రూపాయలు రికవరీ అయినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలియజేశారు ఈ క్రమంలో భక్తులు ఆలయాన్ని దర్శించి ఆంజనేయ స్వామికి పూజలు అందించారు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

# అదనపు కలెక్టర్ ను సన్మానించిన ఫోర్త్ క్లాస్ ఉద్యోగులు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెల్ల బాపు ) :** జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా రాజగౌడ్నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. శనివారం జగిత్యాల జిల్లా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు క్యారంగుల అరుణ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్ ఛాంబర్ కు వెళ్లి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యూ. నారాయణ, నజీమోద్దిన్, చాంద్ పాషా, శంకర్, రత్నం, సుజనా, సతీష్, శ్రీనివాస్, మోహన్, భాగ్య, రాజు, శేఖర్ రెడ్డి, శేఖర్ తదితరులున్నారు.

# కేటీఆర్ కు ఘన స్వాగతం పలికిన బీఆర్ఎస్ శ్రేణులు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 13:** బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట వద్ద శనివారం బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. చలో గద్వాల్ గర్జన బహిరంగ సభకు వెళుతున్న కేటీఆర్ కు దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శాలువా కప్పి సన్మానించారు. చాలామంది పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ తో కరచాలనం చేయడానికి పోటీపడ్డారు. మరి కొంతమంది సెల్ఫీలు దిగారు కేటీఆర్ రాక సందర్భంగా బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘన సన్మానం

**బిజెపి పార్టీ మరికల్ మండల అధ్యక్షుడు మంగలి వేణుగోపాల్ కు ఘన సన్మానం**



**నేటి సాక్షి, నారాయణపేట సెప్టెంబర్ 13 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్ కు బిజెపి రాష్ట్ర నాయకులు మక్తల్ కొండయ్య ఆధ్వర్యంలో మరికల్లో నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో శాలువాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కే నర్సం గౌడ్, మండల నాయకులు గొల్ల రాజేష్, భాస్కర్ రెడ్డి, కోసూరు రవి, సత్యనారాయణ, నరేందర్ గౌడ్, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాగతోత్సవ వేడుకలు

**జగిత్యాల నలంద కళాశాలలో**




**నేటి సాక్షి ( పూరెల్ల బాపు ) :** జిల్లా కేంద్రంలో నలంద డిగ్రీ కళాశాల బీఎస్సీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ మీరంతా జెన్ జెడ్ యువత అని జెన్ జెడ్ యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని నేపాల్ యువత మనకు చూపించారని మీరు కూడా మీ యొక్క తెలివితేటలు, ఉత్సాహాన్ని, శక్తి యుక్తులను సరియైన దారిలో గనక ఉంచితే ఏదైనా సాధించగలరని మిమ్మల్ని సరియైన దారిలో నడిపించడానికి నలంద కళాశాల ముందుంటుందని కళాశాల ఇచ్చే కార్యక్రమాలను సూచనలను పాటిస్తూ విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శవంతమైన జెన్ జెడ్ యువతగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిచే గత సంవత్సరం కార్పోరేట్ ఉద్యోగాలు సాధించిన మరియు క్యాంపస్ సీట్లు సాధించిన విద్యార్థులకు మెమెంటోలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బిఎస్సి విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘన సన్మానం

- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా మంత్రి రేవంత్ రెడ్డికి ఘన సన్మానం
- ముఖ్యమంత్రిని కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి, పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 13 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి గారిని శనివారం కలిపి గారికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి గారు, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు మరియు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 20 లక్షల నష్ట పరిహారం ఇస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి ధన్యవాదాలు తెలిపిన మంత్రి వాకిటి శ్రీహరి గారు, ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి గారు మరియు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి గారు. త్వరితగిన భూసేకరణ ప్రక్రియ ముగిస్తామని మంత్రి వాకిటి శ్రీహరి గారు, ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారు మరియు శివ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గారికి చెప్పారు.

# అక్కిర యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

- మహేశ్వరం మండలంలో బిజెపి పార్టీకీ 30 సంవత్సరాలుగా సేవలందించిన యాదయ్య
- మహేశ్వరం నియోజకవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ అందేలా. శ్రీరాములు యాదవ్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం
- దశదిన కర్మ కార్యక్రమంలో... పాల్గొని 5 లక్షల ఆర్థిక సహాయం చేసిన బిజెపి నాయకులు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామానికి చెందిన అక్కిర యాదయ్య గుండెపోటుతో అకాల మరణం చెందడంతో బిజెపి పార్టీకీ తీరని లోటు అంటూ... పార్టీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుంది అని తెలియజేస్తూ మహేశ్వరం మండల్ అధ్యక్షులు టి యాదేష్ ఆధ్వర్యంలో.. పార్టీలో ఉన్నటువంటి నాయకులకు యాదన్న మరణం పార్టీకి తీరని లోటు మండల నాయకులతో పాటు గ్రామస్థాయి కార్యకర్తల సహకారంతో.. ప్రతి ఒక్కరితో మాట్లాడి.. మహేశ్వరం మండల్ అధ్యక్షులు.. 5 లక్షల రూపాయల్ని సహాయంగా కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బసవ పాపాయిగౌడ్ జిల్లా మాజీఅధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్రనాయకులు కడారి జంగయ్య యాదవ్, మండల అధ్యక్షులు టి. యాదేశ్ జిల్లా కార్యదర్శి ఆయిలా యాదయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ న్యాయవాది అశోక్ తుమ్మలూరు మాజీ ఎంపిటిసి మద్ది రాంరెడ్డి మరియు రామచంద్ర రెడ్డి మండల మాజీ సర్పంచులు. శ్రీరాములు యాదవ్, బి. శంకర్, కాసుల సురేష్, శ్రీనివాస్, మరియు బీజేవైఎం నాయకులు బి.రఘుగౌడ్ ఆకుల ప్రకాష్ ఎం శివకుమార్ ఎర్ర పాండు మరియు తదితరులు పాల్గొన్నారు

# జాయింట్ స్టాఫ్ కౌన్సిలింగ్ సమావేశం ఏర్పాటు పై హర్షం

## టిఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శి గడ్డం శ్రీనివాస్

**నేటిసాక్షి/మంగపేట:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలా సమన్వయంతో జాయింట్ స్టాప్ కౌన్సిలింగ్ (జె ఎస్ సి) సమావేశం ఏర్పాటు చేయడంపై తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) మంగపేట మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు మండల కేంద్రంలో శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో సర్వీస్ చేస్తున్న ఉద్యోగ నాయకులతో దాదాపు 30 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఆహ్వానించి జాయింట్ స్టాప్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని ప్రస్తుత ప్రభుత్వ జీవోనెంబర్ జారీ చేశారు మండల అధ్యక్షులు గుండం పురోషోత్తం మాట్లాడుతూ 2016 మే 31వ తారీకున ఇట్టి జీవో ను గత ప్రభుత్వం రద్దు చేయడం జరిగింది ఈ సమావేశంలో ప్రభుత్వ అధికారులు రాష్ట్ర నాయకులు పాల్గొని రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం పాల్పడే విధంగా కొన్ని సుదీర్ఘమైన నిర్ణయాలు తీసుకోవాలని ఇందులో బాగాంగా గత ప్రభుత్వం జీవో నెంబర్ 317 అంశంలో ఇబ్బందులకు గురి అవుతున్న స్థానికతను పాటించి వారి వారి సొంత జిల్లాలకు పంపించాలని అదే విధంగా ఉమ్మడి జిల్లాలో మ్యాచువల్ లో వెళ్లిన ఉపాధ్యాయులకు సర్వీస్ ప్రొడక్షన్ కల్పించే విధంగా తీసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గడ్డం ప్రేమ్ కుమార్ అల్లం శ్రీనివాస్ మాలోతు రాజు జోగ్నేశ్వర్ రావు నాగేశ్వరరావు మల్లం నరేష్ హరిలాల్ రాజేందర్ లౌడియా రమేష్ పాల్గొన్నారు.



# తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయను



- పాలమూరు జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో- కోఆర్డినేటర్ గా

గోవర్ధన్ యాదవ్ నియామకం

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 13:** మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ గా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయపల్లి గ్రామానికి చెందిన గోవర్ధన్ నాయిని శనివారం పార్టీ అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా గోవర్ధన్ నాయి మాట్లాడుతూ తనను జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో-కోఆర్డినేటర్ గా నియమించినందుకు పార్టీ అధిష్టానానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు పాటు పడతానన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టి పి సి సి అధ్యక్షులు,ఎం ఎల్ సి బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మహబూబ్ నగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కు గోవర్ధన్ నాయి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శివాంత్ రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేజ్ అహ్మద్, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు, కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కో - కోఆర్డినేటర్ గోవర్ధన్ నాయి అన్నారు.

# అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లండి



- గట్టుపల్లి లో కెసిఆర్ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం
- స్థానిక ఎన్నికలలో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయండి
- అనిత హరినాథ్ రెడ్డి

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 13:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని గట్టుపల్లి లో.. కెసిఆర్ రిసార్ట్ లో డాక్టర్ తీగల అనిత రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని పార్టీని మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలను అంతా సమన్వయంతో పనిచేస్తూ పార్టీ గెలుపుకు కృషి చేయాలని పార్టీని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు ఈ యొక్క కార్యక్రమంలో.. మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి నరసింహ, తో పాటు.. గ్రామ శాఖ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పలువురు నాయకులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి




## బీజేపీ మండలం అధ్యక్షులు తిప్పర్తి నికేష్

**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని , 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని గన్నేరువరం బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ పిలుపునిచ్చారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా గుగ్గిళ్లపు రమేష్ హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాల్లో,అన్ని మండలాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు. 18న స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఆత్మనిర్బర భారత్ , వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి , యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. 25న దీన్ దయాళ్ జి కి నివాళులు అర్పించడం, బూత్ స్థాయిలో మొక్కలు నాటడం , 27 న దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి , లాల్ బహుదూర్ శాస్త్రి లకు నివాళులు, పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, విలాసారం రామచంద్రం, ఎలేటి చంద్రారెడ్డి , మచ్చ బాలరాజు, పుల్లెల రాము ,అరికాంతపు అనిల్ రెడ్డి, నందికొండ సురేందర్ రెడ్డి , పుల్లెల జగన్మోహన్, స్వామి రెడ్డి, కనుకుంట్ల విష్ణు ,బలరాం రెడ్డి, బుర్ర చంద్రశేఖర్ ,బుర్ర సత్తయ్య, కార్యకర్తల పాల్గొన్నారు.

# దశధిన కార్యక్రమానికి బీజేపీ నాయకులు హాజర్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ తండ్రి బొడ్డు చంద్రమోహన్ దశ దినకర్మ కార్యక్రమానికి శనివారం గన్నేరువరం మండల బిజెపి నాయకులు హాజరై సంతాపం తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ,రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్, సీనియర్ నాయకులు విలాసారం రామచంద్రం , ఎలేటి చంద్రారెడ్డి, పుల్లెల రాము ,పుల్లెల జగన్మోహన్ సాయి గణేష్, బోయిన హరీష్ , తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిగా కూకట్ పల్లి కోర్టుకు హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 13 :** చాలా రోజుల తర్వాత న్యాయవాదిగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి(జిఎంఆర్) ఈనెల 12న హైదరాబాద్ లోని కూకట్ పల్లి కోర్టుకు హాజరయ్యారు. వృత్తిరీత్యా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి హైకోర్టు న్యాయవాది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకద్ర నియోజకవర్గం తరపున కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయ దుందుభి మోగించారు. అప్పటినుండి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అవసరమైనప్పుడు హైదరాబాద్ లోని కూకట్ పల్లి కోర్టుకు హాజరై తన వాదనలను వినిపిస్తారు. అందులో భాగంగానే ఇప్పుడు కూడా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోర్టుకు హాజరై తన వాదనలను వినిపించారు. ఈ సందర్భంగా కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిని సాటి న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. పూలే బొకెలు అందజేసి సత్కరించారు.

# జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో అర్డినేటర్గా శివ



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణానికి చెందిన బొద్దుల శివకుమార్ను జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్మీడియా కో అర్డినేటర్గా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్రెడ్డి శనివారం శివకు నియామక పత్రం అందజేసారు. యువజన కాంగ్రెస్ పటిష్టతకు శివ చేస్తున్న సేవలను గుర్తించి రాష్ట్ర నాయకత్వం సోషల్ మీడియా కో ఆర్డినేటర్గా నియమించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వినూత్నరెడ్డి, , జగిత్యాల నాయకులు భీరం రాజేష్, కోరుట్ల నాయకులు పెంట ప్రణయ్, ధర్మపురి నాయకులు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర(శివాజీ) మహిళ యూత్అధ్యక్షురాలిగా నివేదిత రెడ్డి



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణానికి చెందిన సంఘమిత్ర (శివాజీ) మహిళ యూత్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా ఎద్దండి నివేదిత రెడ్డి ఉపాధ్యక్షురాలిగా పాతూరి కావ్య రెడ్డి, కోశాధికారిగా బోడుగం భావన రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొయ్యడి సనజ రెడ్డి లను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పాతూరి వనజరెడ్డి,జిల్లాల భాగ్యరెడ్డి,కుంబాల అక్షర రెడ్డి, నాగిరెడ్డి స్వప్న రెడ్డి,,ఎద్దండి మమత రెడ్డి,,ఎద్దండి సుష్మిత రెడ్డి,,తురగ రోజ రెడ్డి,,కుర్మ కవితరెడ్డి,,పిన్ రెడ్డి మంజుల రెడ్డి, పటేల్ రమా రెడ్డి,,బేతి మానస రెడ్డి లను ఎన్నుకున్నారు. కాగ రాయికల్లో దుర్గ ఉత్సవాలను విజయవంతం చేయాలని ముద్రించిన వాల్పోస్టర్, కరపత్రాలను మహిళలు ఆవిష్కరించారు.

# జావిద్ ను సన్మానించిన ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** నియోజకవర్గ పరిధిలోని వేములపల్లి మండల కేంద్రానికి చెందిన డాక్టర్. షేక్ జావిద్ ఉస్మానియా యూనివర్సిటీ ఓరియంటల్ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగులో ముస్లింవాద సాహిత్యం–సామాజిక వాస్తవికత అనే అంశంపై పీహెచ్ డి పూర్తి చేసి ఈ నెల 11న ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం నుంచి పీహెచ్ డి పట్టా అందుకున్న సందర్భంగా, మిర్యాలగూడ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మస్జీద్ సరాయే మీరాలంలో పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. డ్రై ఫ్రూట్స్, స్వీట్స్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజషన్ బాధ్యులు ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. అయూబ్, ఎండి.నాహీద్ లు మాట్లాడుతూ, మిర్యాలగూడ నియోజకవర్గం, పట్టణంలోనే ముస్లిం యువకుడు ముస్లింవాద సాహిత్యం–సామాజిక వాస్తవికత అనే అంశంపై పరిశోధనాత్మక థీసీస్ సమర్పించి తొలి సారి డాక్టర్ ఆఫ్ ఫిలోసోఫీ (పి.హెచ్.డి) పట్టా పొందడం అభినందనీయమని అన్నారు. పరిశోధనాత్మక వ్యాసం రాసినందుకు ఆయనను పలువురు సన్మానించారు. రాబోయే రోజులలో డాక్టర్ షేక్ జావిద్ ఉన్నత శిఖరాలకు ఎదిగి, పేద పిల్లల విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు జహాంగిర్ అలీ, ఎం.ఎ.మన్నాన్, కైసర్, ఎండి.జానీ, పర్వేజ్, అజీముద్దీన్, నవాజ్, నజీర్, మౌజన్ మహిమూద్ అలీ, ఆరిఫ్ అలీ, ముజీబ్, మొయిాద్, జుబేర్, అబ్బాస్, రజాఖాద్రి, సలాఖాద్రి, పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్ లో పేరెంట్స్ మీటింగ్



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) సెప్టెంబర్ 13:** పట్టణంలోని ప్రభుత్వ దళిత అభివృద్ధి బాలుర వసతి గృహంలో శనివారం పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సహాయ సంక్షేమాధికారి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా హాస్టల్లో నాణ్యమైన భోజనం,ఇతర వసతులు, చదువు పట్ల వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారని తెలిపారు. విద్యార్థుల సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి రాజు, ప్రధానోపాధ్యాయురాలు సునంద, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట.



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్) సెప్టెంబర్ 13 :** రైతుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మున్సిపాలిటీ లోని మోదేల లో పొలం బాటను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు విద్యుత్ సిబ్బంది కలిసి వంగిన పోల్స్ ను సరి చేయడం ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఎర్తింగు, లూస్ లైన్స్ సరిచేశారు. ఈ సందర్భంగా ఏఈ గణేష్ మాట్లాడుతూ... రైతులు పొలాలలోని మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. దాని ద్వారా నాణ్యమైన విద్యుత్ అందుతుందన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే రైతులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. అగ్రికల్చర్ కు నాణ్యమైన విద్యుత్ అందియడమే తమ లక్ష్యం అని అన్నా రు.ఈ కార్యక్రమంలో జి నర్సింగరావు, ఎఫ్ఎం సత్యనారాయణ, లైన్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, భూమన్న,స్థానిక విద్యుత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు

**మున్నా ఎలక్ట్రానిక్ అధినేత హుసేన్ భాష కుమారుడు వలిమా వేడుకలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖులు.**





**నేటి సాక్షి:పాములపాడు సెప్టెంబర్ 13 :** పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామంలో మున్నా ఎలక్ట్రానిక్ అధినేత–షేక్.హుసేన్ భాష కుమారుడు ఫిజియోథెరపిస్టు డాక్టర్ షేక్.అల్తాఫ్ హుసేన్ వలిమా(పెల్లి) వేడుకలో ప్రముఖులు మండల కో ఆప్టేడ్ మెంబర్– సయ్యద్.ముర్తుజాఅలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు– కలబండి.అంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు– ఎస్.షేక్షాఅలి, మండల ఉపాధ్యక్షుడు–షేక్.మహమ్మద్ రఫీ, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్– ఎస్.షర్ఫుద్దీన్ అలి, సోషల్ మీడియా ప్రతినిధి–డక్కా.శ్రీకాంత్, తదితరులు పాల్గొని, షాది ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మౌలానా షేక్.అరిఫ్ భాష, నాయకులు ఆదిల్ భాష, ఎస్.రఫీ, మౌలాలి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొనడం జరిగింది.

# అల్ఫోర్స్ ఈ-టెక్నోలో హిందీ దివస్

**హిందీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**



**నేటిసాక్షి, కరీంనగర్:** స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ–టెక్నో పాఠశాలలో ముందస్తు జాతీయ హిందీ దివస్ ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడకులకు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడారు. హిందీ భాష ద్వారా ఎన్నో అవకాశాలు ఉంటాయని, హిందీ భాష మాట్లాడే వారికి ఉపాధి అవకాశాలు చాలా ఉంటాయని చెప్పారు. హిందీ భాష ద్వారా మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో సైతం ఈ భాష ద్వారా పలు అవకాశాలను పొందగలుగుతామని అభిప్రాయపడ్డారు. హిందీ భాషలో ఉన్న మాధుర్యం చాలా గొప్పనైనదని ప్రతి ఒక్కరూ హిందీ భాషను అలవాటు చేసుకోవాలని మరియు మరియు భావ ప్రసార పద్ధతులను పెంపొందించుకోవచ్చని చెప్పారు. మన భారతదేశంలో ఎక్కువ మంది మాట్లాడే ముఖ్యమైన భాషలలో హిందీ భాష ఒకటి అని, ఈ కాలంలో హిందీ భాష రావడం చాలా అవసరమన్నారు. ఈ సందర్భంగా హిందీ టీచర్లను ఆయన ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించేలా చర్యలు తీసుకోవాలి



- మార్కెట్ యార్డులో ఉన్న యూరియా ను పరిశీలిన
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :** యూరియా సరఫరాపై వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి రైతులకు ఇరియా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఉన్న మార్క్ఫెడ్ స్టాక్ స్టోర్ చేసే అవేజ్ గొడౌన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు ఇంతవరకు ఎంత యూరియా వచ్చింది, రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు ఎంత యూరియా పంపించారు, గతేడాదికన్నా ఎక్కువ వచ్చిందా, తక్కువ వచ్చిందా, ఎంత నిల్వ ఉంది, యూరియా పంపిణీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా తదితర వివరాలను వ్యవసాయ అధికారుల ను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అవేజ్ గొడౌన్ నుంచి రైతు సేవా కేంద్రాలకు, పిఏసీఎస్, డిసిఎమ్ఎస్ లకు యూరియా పంపించడంపై దృష్టి సారించాలన్నారు. సీఎంఏఐడి యాప్ ద్వారా రైతులకు యూరియాను అందజేయాలన్నారు. తదుపరి రైతులు యూరియా కొనుగోలులో ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే లేదా అధిక ధరల అమ్మకాలుకు సంబంధించి రైతులు వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలని రైతులకు సూచించారు.ఎరువుల కోసం వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్ డి ఓ, గ్లోరియా, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ పోటీలలో శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థుల హవా

- పలు పోటీలలో ప్రధమ,ద్వితీయ స్థానాలు కైవసం
- క్రీడాలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందనలు
- విద్యార్థులకు అభినందన తెలిపిన భార్గవి స్కూల్ ఉపాధ్యాయులు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ఫెడరేషన్ ఆధ్వర్యంలో యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన వివిధ పోటీలలో శ్రీ భార్గవి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచినట్లు పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్ పేరాల వెంకట సురేష్ తెలిపారు. మండల స్థాయి అండర్ 17 చెస్ పోటీలలో శ్రీ భార్గవి హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న ఎట్రా అమూల్య ప్రథమ స్థానం ను కైవసం చేసుకున్నారు. అండర్ 14 చెస్ పోటీలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఎట్రా దేవిశ్రీ ప్రథమ స్థానాన్ని గెలుపొందారు. అదేవిధంగా అండర్ 17 బాలికల విభాగంలో 600 మీటర్ల పరుగు పందెంలో వై అమూల్య ద్వితీయ స్థానాన్ని చెస్ బాలుర విభాగం అండర్ 17 లో పిట్టు అజయ్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానాన్ని పొందారు. అండర్ 17 బాలుర విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చెందిన తుమ్మ పవన్ కుమార్ రెడ్డి ప్రథమ స్థానాన్ని 100 మీటర్ల పరుగు పందెంలో తుమ్మ పవన్ కుమార్ రెడ్డి ద్వితీయ స్థానాన్ని 400 మీటర్ల పరుగు పందెంలో 9వ తరగతి చెందిన దొంతిబోయిన వెంకటేష్ రెడ్డి తృతీయ స్థానాన్ని గెలుపొందారు. అదేవిధంగా దొంతిపోయిన వెంకటేశ్వర్ రెడ్డి అండర్ 17 లాంగ్ జంప్ లో తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అండర్ 14 బాలుర విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో కే జస్వంత్ ప్రథమ స్థానాన్ని 200 మీటర్ల పరుగు పందెంలో కే జస్వంత్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు అదే విధంగా కె.జస్వంత్ రెడ్డి షార్ట్ పట్టు మరియు లాంగ్ జంపులందు ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. షటిల్ అండర్ 14 బాలికల భాగంలో సయ్యద్ మెహ్రూనిస ద్వితీయ స్థానాన్ని బాలుర విభాగంలో 9వ తరగతికి చెందిన రాజోలు ఈశ్వర్ అఖిల్ ద్వితీయ స్థానాన్ని సాధించారు అదేవిధంగా బాలుర విభాగం అండర్ 17 నందు షటిల్ నందు సైఫ్ ఉద్దీన్ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ ప్రతిభవంతులుగా తీర్చిన పాఠశాల పీఈటి శివారెడ్డిని మరియు బహుమతులను గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పివి సురేష్ ప్రిన్సిపాల్ పి లక్ష్మి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు దివ్య ,రిజ్వానా ,సత్యవాణి ,సునీత, చక్రవర్తి, వేణు, సాహితీ ,శివప్రసాద్, నవీన్ కుమార్ పలువురు ప్రత్యేకంగా అభినందించారు. వివిధ స్థానాల్లో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
ఆదివారం
14 సెప్టెంబర్2025


# బాధిత కుటుంబాలకు పొంగులేటి ఆత్మీయ భరోసా

- 59 కుటుంబాలకు స్వయంగా సహాయం అందించిన నాయకులు.



**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 13:** పాలేరు నియోజకవర్గంలో చనిపోయిన కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసా కొనసాగుతుంది.. శనివారం కూసుమంచి మండలంలోనీ గ్రామాల్లో వివిధ కారణాలతో మరణించిన కుటుంబాలకు పొంగులేటి శీనన్న ఆత్మీయ భరోసాను స్థానిక కాంగ్రెస్ నాయకులు అందించారు.. కూసుమంచి, మునిగేపల్లి, నేలపట్ల కోక్యాతండా, గట్టుసింగారం, పెరకసింగారం, జక్కపల్లి ఎస్సీ కాలనీ, మంగళ్ తండా, భగత్ వీడ్ తండా, నాయకన్ గూడెం, పాలేరు, నరసింహులగూడెం, ఉ డతలుగూడెం, గైగోలపల్లి, పోచారం, కిష్టాపురం, ముత్యాల గూడెం,ధర్మ తండా, లోక్య తండా, గంగ బండ తండా, గురువాయిగూడెం గ్రామాల్లో అనారోగ్య కారణాలతో మ-రణించిన కుటుంబాలకు పొంగులేటి శ్రీనన్న ఆత్మీయ భరోసా కింద ప్రతి కుటుంబానికి 10,000/వేల రూపాయలు కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. ఈ సహాయం దుఃఖంలో ఉన్న కుటుంబాలకు సహాయం మాత్రమే కాదు ఒక భరోసాగా నిలుస్తుంది అని స్థానికులు తెలిపారు.. బాధిత కుటుంబ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనన్న సేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, కూసుమంచి మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, మహమ్మద్ హాఫీజుద్దీన్, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి , బొంగా నాయక్, జర్పుల శ్రీను నాయక్, అంతోటి వెంకన్న కొండా మహిపాల్ , మహమ్మద్ రఫీ,శేఖర్ రెడ్డి , సోషల్ మీడియా గోకినపల్లి గోపి, బోయిన సాయి తదితరులు పాల్గొన్నారు..

# పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

- కెసిఆర్ ప్రారంభించిన పథకాలు సైతం అమలు చేయడంలో విఫలమవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.



**నేటి సాక్షి వికారాబాద్:** కాంగ్రెస్ పాలనలో ప్రజలకు త్రాగునీటి కష్టాలు తప్పడం లేదు.. బిందెడు నీరు దొరకక మహిళలు అల్లాడుతున్నారు. వికారాబాద్ నియోజకవర్గం దారూర్ మండలం మున్నూరు సోమారం గ్రామంలో మంచినీరు కోసం మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుండి ఆటోలలో బిందెలు, డ్రమ్ములతో నీటిని తెచ్చుకోవడం, ఖాళీ బిందెలతో మహిళలు రోడ్డుపై ఎదురు చూసే పరిస్థితి రావడం బాధాకరం ఇచ్చిన ఆరు గ్యారంటీలు నెరవేర్చడం మీకు ఎలాగు చేతకాదు, కనీసం కెసిఆర్ ప్రారంభించి, ప్రతి ఇంటికి నీరు అందించిన మిషన్ భగీరథ పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేయలేరా..? గత 10 ఏళ్లలో ఎన్నడూ లేనివిధంగా మంచినీటి కోసం మహిళలు కాళి బిందెలతో రోడ్డు మీదకు రావలసిన పరిస్థితిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది.గ్రామంలో ఉదయం లేవగానే ఉ పాధి, వ్యవసాయం పనులకు వెళ్లి జీవనం సాగించుకునే రైతులు, కూలీలు మధ్యాహ్నం ఒంటి గంట వరకు నీళ్ల కోసం పనులు మానుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రభుత్వానికి కొత్త పథకాలు ప్రారంభించచేతగాదు, ఇచ్చిన హామీలు నెరవేర్చలేరు, కనీసం కెసిఆర్ పాలనలో ప్రారంభించి, సక్రమంగా అమలైన పథకాలను సైతం కొనసాగించలేని దుస్థితిలో ఉంది. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో మహిళలు ఎన్నడూ కాళీ బిందెలతో రోడ్డు ఎక్కలేదు కానీ ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంచి నీటి కోసం మహిళలను రోడ్డు ఎక్కించింది.కెసిఆర్ పాలనలో ప్రతిరోజు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు అందిస్తే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పాలనలో కనీసం నాలుగు రోజులకు ఒకసారి కూడా నీళ్లు అందించలేకపోతున్నారు. కెసిఆర్ పాలనలో సక్రమంగా అంది, కాంగ్రెస్ రాగానే నీటి కటకట ఎట్ల మొదలైంది? ఈ పరిస్థితికి కారకులు ఎవరు.? ఇకనైనా ఈ దద్దమ్మ ప్రభుత్వం కళ్లు తెరిచి, రాష్ట్రవ్యాప్తంగా త్రాగు నీటి కోసం మహిళలు పడుతున్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలి.

# ఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి

- తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ ఆవిర్భించిన 12ఏళ్ల తర్వాత ఫోటోగ్రాఫర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంలో మొదటి విజయం సాధించిన తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్.



**నేటి సాక్షి ప్రతినిధి( సుధాకర్ గౌడ్ ముదేలి ):** తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ వెంకట్ రెడ్డి , మరియు రాష్ట్ర అధ్యక్షులు హుసేన్ నేతృత్వంలో %జవీ% రేవంత్ రెడ్డి వారి నివాసంలో కలిసి రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళారు రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కెమెరాల పైన విధిస్తున్న 18 GST వలన ఫోటోగ్రాఫర్స్ పై స్థోమతకు మించిన భారం పడుతుందని అది రీయింబర్స్మెంట్ రూపంలో తిరిగి ఇప్పించాలని కోరడం జరిగింది ఫోటోగ్రాఫర్లకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని . హైదరాబాద్ పట్టణంతో పాటు అన్ని జిల్లా కేంద్రాలలో ఫోటో భవనాలు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరడం జరిగింది అర్హులైన ఫోటోగ్రాఫర్స్ కు ప్రభుత్వ గుర్తింపు కార్డులు అందజేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళారు అనంతరం హైదరాబాద్ లో నిర్వహిస్తున్ ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన వలసిందిగా ఆహ్వానించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ రెడ్డి గారు,అధ్యక్షులు SK.హుసేన్ గారు, కోశాధికారి మాధవరెడ్డి రెడ్డి ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుటుంబ భరోసా ఇన్చార్జి నాగరాజు గారు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ జంగారెడ్డి గారు మరియు FPVA వైస్ ప్రెసిడెంట్ వీరేశ్ గారు మరియు రాష్ట్ర I&PRO శేఖర్ గౌడ్ గారు పాల్గొన్నారు

# ఘనంగా ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జన్మదిన సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలగిరి అశోక్, పగిడి జీడయ్య యాదవ్ లు మాట్లాడుతూ, బీసీల కోసం 50 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నాం అని అన్నారు. బీసీలకు పంచాయతీరాజ్ ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఎన్నో పోరాటాలు చేసిన వ్యక్తి అలాగే బీసీ విద్యార్థులకు ఉచిత విద్య, అందించాలని అనేక పోరాటాలు చేసి విజయం సాధించిన బీసీల బాంధవుడు ఇలా చెప్పుకుంటూ పోతే, అనేక పోరాటాలు అనేక విజయాలు ఆర్. కృష్ణన్న తోటి సాధ్యమయ్యాయని వారు అన్నారు. అలాగే బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల గురించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న గొప్ప వ్యక్తి మన ఆర్. కృష్ణన్న అని అన్నారు. ఆర్ .కృష్ణయ్య ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఇప్పుడు ఆరోగ్యంగా ఉ ండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుని కోరుకుంటున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జక్క నాగేశ్వరరావు, వెంకటేష్ గౌడ్, గంగాధర్, నరేష్, శంకర్, ప్రసాద్, సతీష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 13 :** హైదరాబాద్ లోని ఇందిరా భవన్ లో శనివారం జరిగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో పాలమూరు జిల్లా డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ లు మహేష్ కుమార్ గౌడ్, అద్దంకి దయాకర్, యూత్ కాంగ్రెస్ జాతీయ మరియు రాష్ట్ర అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ గెల్చుకున్న జైలర్ మొగిలేష్

ప్రిజన్ డ్యూటీ మీట్ -2025 లో



**నేటి సాక్షి (జగిత్యాల టౌన్ )పూరేళ్ళ బాపు :** అల్ ఇండియా ప్రిజన్ డ్యూటీ మీట్ -2025 గేమ్స్ సెప్టెంబర్ 9 నుండి 11 వరకు హైదరాబాద్ లోని పోలీస్ అకాడమీ లొ ఘనంగా నిర్వహించడం జరిగింది . 21 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి ఆయా రాష్ట్రాల తరుపున జైల్ల శాఖ కు చెందిన దాదాపు 1300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. మన రాష్ట్రము తరుపున పాల్గొన్న జగిత్యాల స్పెషల్ సబ్ జైలర్ స్వర్గం మొగిలేష్ వన్ మీట్ డ్రిల్ విభాగంలో గోల్డ్ మెడల్ గెలచుకోవడం జరిగింది. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. జైలర్ మొగిలేష్ ను జగిత్యాల స్పెషల్ సబ్ జైలు సిబ్బంది అభినందించారు.

# ఉత్తమ కరెస్పాండెంట్గా కొత్తపల్లి రాజేందర్ రెడ్డి ఎంపిక

ఘన సన్మానం.....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 13 :** మహబూబ్నగర్ జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్యదేవోభవ 2025 అవార్డ్స్ కార్యక్రమంలో ఉత్తమ కరస్పాండెంట్ గా గౌతమ్ మోడల్ హై స్కూల్ అధినేత కొత్తపల్లి రాజేందర్ రెడ్డి గారు అవార్డు తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఉత్తమ ఉ పాధ్యాయుడిగా ఎల్. బి మహేందర్ గారికి దక్కడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మహబూబ్నగర్ శాసనసభ్యులు యెన్నాం శ్రీనివాస్ రెడ్డి గారు తెరాస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ గారు తెరాస్మా మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ గారు పాల్గొనడం జరిగింది.

# కాటిపేరి పరామర్శించిన మండల నాయకులు



**నేటి సాక్షి న్యూస్ సెప్టెంబర్ 13 :** Ex ZPTC శ్రీమతి రుక్మిణమ్మ, సంఘం అధ్యక్షులు లద్దిగం కృష్ణారెడ్డి అన్న, Ex Vice MPP వెంకట రెడ్డి అన్న, మండల ఉపాధ్యక్షులు జంగాలపల్లి రమణ అన్న, కాగతి సర్పంచ్ షంషీర్, పరికిధోన గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్ బాబు , పుద్దిపట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు భరత్ రెడ్డి , ఆమినీగుంట గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు , నూనెమద్దలపల్లి ప్రకాష్ , పోన్నిపెంట బ్రహ్మానంద రెడ్డి , శెట్టిపేట శంకరన్న , చిత్రేడ్డిపల్లి కృష్ణన్న, కాటిపేరి పంచాయతీ నాయకులు గంగిరెడ్డి, వెంగళపల్లి సర్పంచ్ భర్త ఓబులేసు, కాగతి నరేష్, గణేష్ , యంబడి కుమార్ తదితరులు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14 ఆదివారం
14 సెప్టెంబర్2025

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్..!

**యూరియా కోసం తిరిగి తిరిగి యాష్టకు వచ్చి యూరియా దొరకలేదని గడ్డి మందు తాగిన రైతు**



**నేటి సాక్షి మహబూబాబాద్ బి. ఆర్.నాయక్ సెప్టెంబర్ 13 :**మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో మల్లెల నరసయ్య అనే రైతు తాను పది ఎకరాలు వ్యవసాయం చేస్తున్నాడు, సరైన సమయానికి యూరియా వెయ్యాలని మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పొగళ్లపల్లి కి కొత్తగూడ సబ్ సెంటర్ కి తిరిగి తిరిగి దొరకటం లేదని చివరికి పంట ఎర్రబడుతుందని వ్యవసాయం పొలం దగ్గరికి వెళ్లి ఈసారి వ్యవసాయం చేయడం వల్ల పెట్టుబడి కూడా రాదు అని మనస్థాపంతో గడ్డి మందు తాగాడు.. హుటా హుటిన అంబులెన్స్ లో కొత్తగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన యువకులు



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 13 :**రోడ్డుకు ఇరువైపు లా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు.నల్లబెల్లి మండలంలోని కన్నారావుపేట నుండి రామతీర్థం స్మశాన వాటిక వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు మూల మలుపులో ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న పిచ్చి చెట్లను ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ యువకులు తొలగించారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుకిరువైపులా మొక్కలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో రోడ్డు ప్రమాదాలు జరిగేవని తెలిపారు. ఈ మేరకు రోడ్డుకిరువైపులా తుప్పలు తొలగించిన యువకులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

# విధేయతకు అరుదైన గౌరవం

**విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ గా శేష బ్రహ్మచారి**

**శేష బ్రహ్మచారికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** విధేయత ,పార్టీ పట్ల నిబద్ధత గా పనిచేసిన నేతకు కూటమి ప్రభుత్వంలో అరుదైన గౌరవం లభించింది. పర్చూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , బీసీ సెల్ నేత కోడూరి శేష బ్రహ్మచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి డైరెక్టర్ గా ప్రభుత్వం నియమించింది. రాష్ట్ర డైరెక్టర్ గా నియమించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శేష బ్రహ్మచారికి ఎమ్మెల్యే ఏలూరి అభినందనలు తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్ లో జిల్లాలో 27 వేల కేసులు పరిష్కారం

- వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ రెడ్డి.
- జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి.




**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా లోకాదాలత్ లో సుమారు 27000 కేసులు పరిస్కారమ-ఎఅయ్యాయి.ఇందులో భాగంగా డ్రాంకన్ డ్రైవ్ కేసులు కూడా ఉన్నాయి.వికారాబాద్ కోర్టు లో సివిల్ కేసులు 14,ప్రిలిటిగేషన్ కేసులు 94, వికారాబాద్ పరిగి కొడంగల్ తాండూర్ నాలుగు నియోజకవర్గలలోని కోర్టు లలో జాతీయ లోకాదాలత్.లో రాజీ మార్గమే రాజ మార్గము అని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అద్వర్యంలో మూడవ నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ న్యాయ వ్యవస్థలో చాలా మంచి గోప్ప సుగుణాలు ఉన్నాయని భారత న్యాయ వ్యవస్థపై ప్రపంచ వ్యాప్తంగా గొప్పగా చెప్పుకుంటారు అన్నారు. న్యాయ వ్యవస్థలో కోర్టులపై పని భారం ఎక్కువ అవడమో, లేదా సరైన న్యాయ మూర్తులు లేకపోవడం లేదా మౌలిక సదుపాయాలు లేకపోవడమో ఇవన్నీ కారాణాల వల్ల సత్వర న్యాయం అందించ లేకపోతున్నం అన్నారు.లోక్ అదాలత్ ద్వార రాజీ పడితే కొన్ని కేసుల్లో అయినా సత్వర న్యాయం అందితే కోర్టుల మీద పని భారం తగ్గుతుంది, ప్రజల్లో కోర్ట్ ల పై నమ్మకము పెరుగుతుంది. ప్రజల్లో కూడ శాంతిసామ-రశ్యాలు నెలకొల్పేందుకు అవకాశం ఉంటుంది. అని కేంద్ర ప్రభుత్వం 1987లో న్యాయ సేవా అధికార చట్టం తిసుకురావడం జరిగింది. దీనివల్ల రాజి పాడదగ్గ కేసులన్నీ ర్రాజీకుదుర్చే అవకాశము ఉంటుందనే లోకాదాలత్ ను ఏర్పాటు చేసి దీనిద్వారా చిన్న చిన్న కేసులను సాగాదియ్య కుండా రాజిపడితే వారి ఇరువురికి సత్వారా న్యాయము జరుగుతుంది.అనే ఉద్దేశముతో ఈకార్యక్రమన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భార్యభర్తల కేసులు కుటుంబ తాగదాలా కేసులు అన్నదమ్ముల కొట్లాట కేసులు, పొలాల గట్ల పంచాయతి కేసులు చెక్ బౌన్స్ కేసులు,మోటార్ ఆక్సిడెంట్ కేసులు, ఇలాంటివి రాజి పడదగ్గ కేసులు పరిష్కరించబడుతాయి అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, జిల్లా న్యాయసేవ సెక్రటి సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శాంతిలత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి వైష్ణవి, ఎస్పీ నారాయణరెడ్డి. బార్ ప్రెసిడెంట్ బస్వరాజ్. న్యాయవాదులు, మాధవరెడ్డి నాగరాజు ,టి వెంకటేష్, రాము, శ్రీనివాస్ పిపిలు మేరాజ్ బేగం అన్వేష్ సింగ్. సమీనా బేగం..డీస్పీ శ్రీనివాస్ రెడ్డి, సీఐ లు బీమ్ కుమార్ రఘురామ్. వెంకట్.,భార్ న్యాయవాదులు సంబంధిత పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోక్యాతండలో పడకేసిన పారిశుధ్యం..



- ఎక్కడ చూసినా కంపుకొడుతున్న డ్రైనేజీలు
- కనీసం బ్లీచింగ్ కూడా చల్లని వైనం..
- దోమలకు ఆవాసాలుగా మురికి కాలువలు
- పొంచి ఉన్న డెంగ్యూ..

**నేటి సాక్షి పాలేరు , సెప్టెంబర్ 12:** అసలుకే వర్షాకాలం ,రోడ్లు ,డ్రైనేజీలు శుభ్రంగా ఉంచాలి.. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తూ పారిశుధ్యంపై దృష్టి సారించాలి ..కానీ కూసుమంచి మండలం కోక్యాతండ గ్రామ పంచాయతీలో పారిశుధ్యం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లు ఉంది.. అసలు పారిశుద్ధ్య పనులు మర్చినట్లు ఉన్నారు.. గ్రామంలోని సైడ్ డ్రైనేజీలు మురికి కూపం లా మారాయి.. దోమలకు ఆవాసాలుగా మారాయి. అసలుకే గ్రామాల్లో విష జ్వరాల ప్రభలుతున్న తరుణంలో పారిశుధ్యంపై దృష్టి సారించాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆ వైపు దృష్టి సారించినట్లు లేదు..గ్రామ పంచాయతీ భవనంలో మాత్రమే బ్లీచింగ్ పౌడర్ చల్లినట్లు ఉన్నారు.. ఊరులో ఎక్కడ చూసినా సైడ్ డ్రైనేజీలు మురికి కుపాలుగా దర్శనం ఇస్తున్నాయి. సాధారణంగా వర్షాకాలంలో వచ్చే వరదలకు డ్రైనేజ్ లోని మురుగు కొట్టుకుపోయి కాస్త శుభ్రంగా ఉంటాయి.. కానీ కోక్యాతండ మాత్రం మురుగు నీరు పేరుకుపోయి దోమలతో సావాసం చేస్తున్నాయి.. పారిశుధ్యం ఇలాగే ఉంటే రాబోయే రోజుల్లో గ్రామంలో విష జ్వరాలు ,డెంగ్యూ ,మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అసలు గ్రామంలోని సైడ్ డ్రైనేజీలో మట్టి తీసి కూడా చాలా నెలలు అవుతుందని, కార్యదర్శికి పారిశుధ్యం పై పట్టింపు లేదని ఆరోపణలు ఉన్నాయి.. ఇకనైన పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు..

# నకిలీ మందు పిచికారీతో ఎండిన వరి పొలం

- ఫెర్టిలైజర్ వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి
- న్యాయం చేయాలని రైతుల డిమాండ్ రాస్తారోకో.



**నేటి సాక్షి,నల్లబెల్లి ప్రతినిధి సెప్టెంబర్ 13:** నకిలీ పురుగు మందుల పిచికారితో ఎండిపోయిన వరి పొలం. ఫర్టిలైజర్ షాప్ యజమాని పై చర్యలు తీసుకోవాలి.తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రైతులు బైఠాయించి నిరసన తెలిపారు. మండలంలోని నందిగామకు చెందిన రైతు ఇస్లావత్ రాజ్ కుమార్ తన మూడు ఎకరాల వరి పొలంలో కలుపు నివారణకు మందు కొనుగోలు చేయడానికి స్థానిక ఖాజా మైనుద్దీన్ ఫర్టిలైజర్ దుకానానికి వెళ్లాడు. రైతు కోరిన 'నామిని గోల్డ్' కంపెనీ మందుకు బదులుగా, షాప్ యజమాని హైమద్ పాషా 'విన్ సూపర్' అనే మరో మందును బాగా పనిచేస్తుందని చెప్పి రూ.1700కు అంటగట్టాడు. రాజ్ కుమార్ ఆ మందును తన పొలంలో పిచికారీ చేయగా, వరి పంట ఎండిపోయింది. పంట నష్టపోయిన తర్వాత షాప్ యజమాని కంపెనీ ప్రతినిధులతో కలిసి రైతు ఇంటికి వచ్చి, నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరాడు. అయితే, 20 రోజులు గడిచినా పరిహారంపై ఎలాంటి స్పందన లేకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు రాజ్ కుమార్ మాట్లాడుతూ, తన నష్టం మరే రైతుకు జరగకూడదని, నకిలీ మందులు విక్రయించే షాపు యజమానిపై అధికారులు చట్టరీత్యా విచారణ జరిపి చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తారోకోలో విద్యార్థి సంఘం నాయకుడు బొట్ల నరేష్, బట్టు సాంబయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు. ఈ నిరసన కారణంగా వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం కలిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరారు.

# నవాబ్ పేట్ మండలంలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) :** మాజీ వైస్ ఎంపీపీ సహా పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ లు సబితా రెడ్డి సమక్షంలో బీ ల్ఆర్ ల్ఎస్ లో చేరిక.మాజీ వైస్ ఎంపీపీ సహా పలువురు మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఉప సర్పంచ్లు, పెద్ద ఎత్తున నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మండల వైస్ ఎంపీపీ బందయ్య గౌడ్, అక్నపూర్ మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, గేటువనంపల్లి మాజీ సర్పంచ్ వేమారెడ్డి, ఉప సర్పంచ్ అక్నపూర్ మందాన పల్లి బందయ్య యాదవ్ లతో సుమారు 100 మంది కాంగ్రెస్ నేతలకు పార్టీ కండువాలు కప్పి సబితమ్మ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజాపాలనలో వైఫల్యం చెందిందని గ్రామ గ్రామాన నేడు అందరూ బీఆర్ఎస్ వైపు చూస్తున్నారన్నారు.యూరియా కోసం రైతన్నలు అవస్థలు పడుతున్న ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా కావటం లేదన్నారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైందన్నారు.రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ రైతులను పట్టించుకోవడం లేదని ప్రజలు గమనిస్తున్నారని అందుకే తెలంగాణ కు కేసీఆర్ శ్రీరామ రక్ష అని, అందుకే అందరూ నేడు బీ ఆర్ ఎస్ లో పెద్ద ఎత్తున చేరుతున్నారని అన్నారు.రాష్ట్రం లో మళ్ళీ రాబోయేది కేసీఆర్ గారి నాయకత్వం లో బీ ఆర్ ఎస్ మాత్రమే అని అన్నారు. నవాబ్ పేట్ మండలం లో బీఆర్ఎస్ బలమైన పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ నాగేందర్ గౌడ్,సీనియర్ నాయకులు భరత్ రెడ్డి,పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి మందుల విజయ్ కుమార్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, పురుషోత్తం,మండల ఉపాధ్యక్షులు అఫ్సర్ ఖాన్, ఎస్సి సెల్ ప్రెసిడెంట్ , ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు జగన్ రెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ ,మల్లేశ్ , శేఖర్, కుమార్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.